




# విజయభాను






విశాఖపట్నం, బుధవారం 07-08-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 42 సంచిక : 285 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# లోక్‌సభలో కశ్మీర కల్లోలం

- జమ్ముకశ్మీర్ పునర్విభజనపై చర్చ
- రాత్రికి రాత్రే ఎలా విభజించారు?
- విభజన, ఆమోదం అంతా నాటకీయ పరిణామమే
- విపక్ష, అధికార పక్షాల మధ్య వాగ్వాదాలు



దిల్లీ: జమ్మూకశ్మీర్ విభజన అంశంలో ప్రవేశపెట్టిన బిల్లులపై లోక్‌సభలో వాడీవేడి చర్చ జరుగుతోంది. ఆర్టికల్ 370ను జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్వాగతించారంటూ నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపీ హసనైన్ మసూదీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఎప్పుడూ ఆర్టికల్ 370ను తరువాయి 2లో..








## రాష్ట్రాభివృద్ధికి ఆర్థికంగా
# సహకరించండి

- ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలుచేయండి
- పీఎం ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసిన జగన్‌బృందం
- ముగిసిన ప్రధాని మోదీ-సీఎం జగన్ భేటీ



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ ముగిసింది. పార్లమెంటు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ భేటీ సుమారు 45 నిముషాల పాటు కొనసాగింది. సీఎం జగన్ వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి, ఇతర ఎంపీలు ఉన్నారు. కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో భేటీ అనంతరం మోదీ నేరుగా సభకు హాజరయ్యారు. రాష్ట్రాభివృద్ధికి ఆర్థికి సాయం చేయాల్సిందిగా సీఎం జగన్ ప్రధానిని కోరినట్టు తెలిసింది. ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలని మోదీని కోరినట్టు సమాచారం. ఇక మోదీతో భేటీకి ముందు సౌత్ బ్లాక్‌లో పీఎం ప్రిన్సిపల్ తరువాయి 2లో..

# లక్ష్యంవైపు చంద్రయాన్-2

వార్త 8వ పేజీలో..

# అధికార దుర్వినియోగం కూడదు

- విభజిస్తే సమగ్రతను పెంపొందించలేం
- చీకటి నిర్ణయాలు సరికాదు
- కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ



దిల్లీ: జమ్మూకశ్మీర్ విభజన, అధికరణ 370 రద్దుపై కాంగ్రెస్ పార్టీలో భిన్న వాదనలు వినిపిస్తున్న తరువాయి 2లో..






# మద్యం నిషేధంపై ప్రభుత్వం ముందడుగు

- 20శాతం మద్యం అమ్మకాల తగ్గింపు
- ఏపీ బేవరెజేస్ కార్పొరేషన్ ద్వారా అమ్మకాలు



అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా మద్యం నిషేధం అమలుపై సర్కార్ దృష్టిసారించింది. తొలి విడతగా 20శాతం మద్యం అమ్మకాలను తగ్గించేలా చర్యలకు శ్రీకారం చుట్టింది. కార్పొరేషన్ ద్వారా మద్యం అమ్మకాలపై విధివిధానాల రూపకల్పన చేయాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు. ఇందులో భాగంగానే ఏపీ బేవరెజేస్ కార్పొరేషన్ ద్వారా అమ్మకాలు జరిపేందుకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా 4,377 షాపులకు గానూ 3,500 షాపుల్లోనే మద్యం అమ్మకాలు తరువాయి 2లో..

# సీఎం కేసీఆర్ మేడిగడ్డ సందర్శన

- గోదావరి మాతకు పూలు, పట్టు వస్త్రాలు సమర్పణ
- ప్రత్యేక హెలికాప్టర్‌లో విహంగవీక్షణం
- ఇంజనీర్లతో కలిసి తాజాపరిస్థితిపై చర్చ



మేడిగడ్డ: కాళేశ్వరం ప్రాజెక్టుతో జీవనదిని తలపిస్తున్న గోదావరిని చూసేందుకు పర్యటన చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుగా మేడిగడ్డ జలాశయం వద్దకు చేరుకున్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో అధికారులు, ఇంజనీర్లతో కలిసి ప్రాజెక్టు సందర్శనకు వచ్చారు. మేడిగడ్డ ఆనకట్టపైకి చేరుకున్న ముఖ్యమంత్రికి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, తరువాయి 2లో..

# తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన!

## వాయుగుండంగా మారనున్న అల్పపీడనం

హైదరాబాద్: ఉత్తర బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారిందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ అల్పపీడనం ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాలకు దగ్గరలో వాయువ్య బంగాళాఖాతం వద్ద ఒడిశాకు ఆగ్నేయ దిశగా 160కి.మీల దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపారు. ఇది రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని.. వచ్చే 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల మీదుగా ప్రయాణించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఈ మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం తరువాయి 2లో..



## సంక్షేమ పథకాలు బాధ్యతగా నిర్వర్తించి
# ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురండి
### గామ వాలెంటీర్ల శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



చోడవరంః రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలలను అందరికీ సకాలంలో అందేలా బాధ్యతగా విధులను నిర్వర్తించి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు మరింత వన్నె తెచ్చేలా గ్రామ వాలెంటీర్లు మంచిపేరు తీసుకురావాలని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ వాలెంటీర్లకు మంగళవారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఎంపిడీవో దుర్గా శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేర్చే సదుద్దేశ్యంతో వాలెంటరీ వ్యవస్థను రాష్ట్రంలో మొదటి సారిగా ప్రవేశపెట్టడం జరిగిందని చిత్త శుద్ధితో ప్రతి ఒక్కరు తమ విధులను నిర్వర్తించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

అనంతరం వాలెంటీర్లకు ధృవీకరణ పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి.మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సింగరావు, టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, పార్టీ కార్యదర్శి సూరిశెట్టి నాగదుర్గ గోవింద,వై.సి.పి నాయకులు మూడెడ్ల శంకర్‌రావు, వెలుగు ఏపీవో ఆదినారాయణ, పంచాయతీ శెక్రటరీ గంగాధర్, పట్నాయక్, వై.సీపీ నాయకులు మళ్ల శ్రీనివాసరావు,శరగడం నాగేశ్వరరావు, శరగడం రామకృష్ణ, దాడి వెంకట అప్పారావు,పార్టీ నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన గ్రామ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలలో గుర్తించిన అంశాలపై నేడు ప్రజా వేదిక

చోడవరంః స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నేడు (బుధవారం) మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలలో గుర్తించిన అంశాలపై నేడు ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దుర్గా శ్యామ్ సుందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 26 నుంచి ఈ నెల 5 వరకు మండలంలోని ఆయా గ్రామాలలో ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందని, వాటిపై స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారుల సమక్షంలో సభావేధికగా చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఆర్టికల్ 370 రద్దు చేయడంపై భవన నిర్మాణ కార్మిక సంఘం హర్షం



చోడవరంః సుదీర్ఘ కాలంగా దేశ సమగ్రతకు, అవరోధంగా మారిన ఆర్టికల్ 370 నిబంధనలు రద్దు చేస్తూ బి.జె.పి ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయంపై చోడవరం డివిజన్ భవణ నిర్మాణ కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయం సమీపంలోని భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. వెంకునాయుడు, ఆకుల దేముడు, గుమ్మాల అమ్మతల్లి, కొసర తాతారావు, గవ్వ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

**చోడవరంలో సి.పి.ఐ ఆధ్వర్యంలో నిరసన:**

ఆర్టికల్ 370ని రద్దు చేయడంపై చోడవరంలో సి.పి.ఐ, నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఆర్.ఎస్.ఎస్, బి.జె.పి కుట్రపూరితంగా నిర్ణయం తీసుకుందంటూ పాతబస్టాండ్ వద్ద తమ నిరసన తెలిపారు.నేరుళ్ల నరసింగరావు, నారాయణరావు, అప్పారావు,వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.డి.పథకాల అమలుతీరుపై కేంద్ర బృందం పరిశీలన



విజయనగరం : కేంద్ర గ్రామీణ అభివృద్ధి పథకాలు జిల్లాలో ఏ విధంగా అములు అవుతున్నాయో పరిశీలించేందుకు మంగళవారం కేంద్ర బృందం విచ్చేసింది. అందులో ప్రిన్సిపల్ కో-ఆర్డి నేటర్లు అంబటి శ్రీనివాస్, సుమంత్ ఉన్నారు. జిల్లాలోని భౌగోళిక పరిస్థితులు, జీవన విధానం, వనరులు, చారిత్రత్మక అంశాలు, వారసత్వ సంపద, పర్యాలక అభివృద్ధికి అవకాశాలు, సంగీత, సాస్కృతికప్రాశస్త్యం, రైల్, రోడ్, ఎయిర్ కనెక్టివిటీపై చర్యలు తదితర విషయాలు జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ వారికి వివరించారు. అనంతరం డి.ఆర్.డి.ఎ, డ్వామా, గృహ నిర్మాణం, రోడ్లు భవనాలు, పంచాయితీరాజ్ తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్, పి.ఎన్.ఏ.పి, ఎన్.ఎఫ్.బి.ఎస్, పింఛన్లు, పి.ఎం.ఏ.వై పి.ఎం.కె.ఎస్.వై తదితర పథకాలు అమలు తీరును వివరించారు. అమల్లో ఎదు రయ్యే సమస్యలను వారి దృష్టికి తీసుకు వచ్చారు. ఈనెల 14వ తదేఈ వరకు జిల్లాలో పలుగ్రామాల్లో వారు పర్యటిస్తారు. ఎల్.కోట మండలం లచ్చయ్యపేట. లింగపేట, సంత పేట, వీరభద్రపేట, ఆర్.బి.పురంలో కోట శిర్లాం, కొట్టక్కి, ముచ్చర్లవలస విజయ నగరంలోని ద్వారపూడి. జొన్నవలస, కోరుకొండ పాలెం తదితర గ్రామాల్లోపర్యటిస్తారు. ఈమేరకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చేతన్‌గార్గ్, డిఆర్‌డిఎ ఏపిడి ప్రసాద్, జెడ్పీ సి.ఇ.ఓ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి నాగేశ్వరరావు, హౌసింగ్ ఇంజినీర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## కర్మ,భక్తి, యోగాల జ్ఞానం భగవద్గీత

విజయనగరం: భగవద్గీతలోని 18 అధ్యాయాలలో ప్రతి ఆరు అధ్యాయాలు కర్మ, భక్తి, జ్ఞాన యోగాలకు సంబంధించినవని వాటిని ఆకళింపు చేసుకుని సత్ఫలితాలు పొందాలని ఆధ్యాత్మిక ప్రసంగీకులు జ్ఞానేశ్వర్ కళ్యాణ్ తెలిపారు. స్థానిక దాసన్నపేటలోని శ్రీజగన్నాధస్వామి ఆలయంల వికాసతరంగిణి ఆధ్వర్యంలో భగవద్గీత 12వ అధ్యాయం పారాయణ అనంతరం కృష్ణాష్టోత్తర, శత నామఅర్చనలు జరిగాయి తదుపరి జ్ఞానయజ్ఞ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యజ్ఞాలు, యాగాల ఫలితాలను భగవంతు నికి సమర్పించాలన్నారు. సంస్థ కన్వీనర్ తల్లాప్రగడ మాట్లాడుతూ శ్రీత్రిదండి రామానుజజీయర్ స్వామి ఆశీర్వాదంతో గీతాజయంతి వరకు జిల్లాలో 12 గోష్టులు ద్వారా గీతాపారాయణం జరుపుతున్నామని తెలిపారు. 108 మంది భక్తులు గీతాపారాయణం 12వ అధ్యాయంతో శ్రీకృష్ణునికి సమర్పిచినట్లు తెలపారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, సత్యనారాయణ, రామరత్నం తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## లోక్‌సభలో కశ్మీర కల్లోలం

సమర్థించలేదని.. దాన్ని రద్దు చేయాలని పోరాడారని చెప్పారు. ఈ విషయంలో మసూదీ సత్యదూరమైన మాటలు చెబుతున్నారని అమిత్ షా ఆరోపించారు. ఆర్టికల్ 370ను శ్యామా ప్రసాద్ స్వాగతించినట్లు ఆధారాలు చూపాలని ఆయన సవాల్ విసిరారు. నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, ఎంపీ ఫరూక్ అబ్దుల్లాను ఎవరూ అరెస్ట్ చేయలేదని.. ఆయన ఇంట్లోనే ఉన్నారని షా చెప్పారు. ఫరూక్ గైర్హాజరీ అంశంపై సభలో డీఎంకే సభ్యులు ప్రశ్న లేవనెత్తిన నేపథ్యంలో అమిత్‌షా ఈవిధంగా స్పందించారు. అనంతరం మసూదీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 125 కోట్ల మంది ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు. ఆర్టికల్ 370 రద్దు బిల్లును జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి ఎందుకు పంపలేదని ఆయన ప్రశ్నించారు. ఈ అంశంలో అక్కడి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాల్సిన అవసరం లేదా? అని మసూదీ మండిపడ్డారు.

## రాష్ట్రాభివృద్ధికి ఆర్థికంగా సహకరించండి

సెక్రటరీ నృపేంద్ర మిశ్రాతో ఏపీ ముఖ్యమంత్రి జగన్ బృందం 40 నిముషాలపాటు సమావేశమైంది. సీఎంతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి, ఇతర ఎంపీలు, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ మేడిగడ్డ సందర్శన

ఎస్పీ భాస్కరన్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. అనంతరం 70,71 గేట్ల వద్ద గోదావరి మాతకు పూలు, పట్టు వస్త్రాలు సమర్పించి సీఎం కేసీఆర్ పూజలు నిర్వహించారు. చిరుజల్లులు కురుస్తున్నప్పటికీ.. బ్యారేజీపై కాలినడకన వెళ్తూ నీటి నిల్వను పరిశీలించారు. వ్యూపాయింట్ వద్దకు చేరుకొని అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏరియల్ సర్వే నిర్వహించారు. అధికారులు, ఇంజినీర్లతో కలిసి విహంగ వీక్షణం ద్వారా గోదావరి పరవళ్లను వీక్షించారు. గోదావరి ప్రవాహానికి సంబంధించిన వివరాలను ఇంజినీర్లు ఆయనకు వివరించారు. అక్కడి నుంచి గోలివాడ పంపుహౌస్ చేరుకొని పరిశీలించారు. అక్కడి అధికారులతో సమావేశమై నీటి ఎత్తిపోతకు సంబంధించి వివరాలపై ఆరాతీశారు. అక్కడి నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టు పర్యటన తర్వాత ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు పయనమయ్యారు.

## మద్యం నిషేధంపై ప్రభుత్వం ముందడుగు

నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఉన్న షాపులనే అద్దెకు తీసుకుని కొనసాగించాలని ప్రభుత్వం యోచిస్తోంది. మద్యం అమ్మకాల కోసం ప్రతి షాపునకు ఓ సూపర్ వైజర్, ఇద్దరు సేల్స్‌మెన్‌లను బేవరేజెస్ కార్పొరేషన్ నియమించుకోనుంది. ఈ నియామాకాలన్నీ ఔట్ సోర్సింగ్ పద్ధతిన జరపాలని నిర్ణయించారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా మద్యం అమ్మకాలపై నిషేధం విధిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ హామీ మేరకే మద్యం నిషేధంపై ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.

## అధికార దుర్వినియోగం కూడదు

వేళ ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ స్పందించారు. కశ్మీర్ విభజనపై ఆయన తీవ్ర స్వరం వినిపించారు. అధికార దుర్వినియోగం వల్ల దేశ భద్రతకే ముప్పు వాటిల్లుతుందని వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్‌ను విభజించడం, ప్రజాప్రతినిధుల్ని నిర్బంధించడం, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం లాంటి చర్యలతో జాతీయ సమగ్రతను పెంపొందించలేం. ఈ దేశం ఇక్కడి ప్రజలచేత నిర్మితమైంది, ముక్కలు ముక్కలైన భూభాగం చేత కాదు. ఇలా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే భవిష్యత్తులో జాతీయ భద్రతపై తీవ్ర పరిణామాలుంటాయి అని ట్విటర్ వేదికగా రాహుల్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కేంద్రం కశ్మీర్‌పై తీసుకున్న కీలక నిర్ణయాలపై మంగళవారం లోక్‌సభలో చర్చ కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు భాజపా ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నారు. తమకు ఎలాంటి సమాచారం అందించలేదని.. రాత్రికిరాత్రికే ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. మరోవైపు పార్టీ సీనియర్ నేతలు జనార్దన్ ద్వివేది, భువనేశ్వర్ కాలితాతో పాటు మరికొంత మంది సభ్యులు కేంద్రం నిర్ణయాన్ని సమర్థించిన విషయం తెలిసిందే.

## తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన!

ఉందని అంచనా వేశారు. తెలంగాణలో మంగళవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, బుధవారం రాష్ట్రంలోని పలు చోట్ల, తరువాత చాలా చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అలాగే మంగళ, బుధవారాల్లో ఒకట్రెండు చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పారు. మంగళవారం కోస్తాంధ్ర, యానాంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిశాయన్నారు. మరుసటి రోజుల్లో కోస్తాంధ్రలోని చాలా చోట్ల వర్షం పడే అవకాశం ఉందన్నారు.

# అప్పుడెందుకు వీడారు.....? ఇప్పుడెందుకు చేరారు......?

- అవకాశవాద రాజకీయాలు నడపడంతో వారికివారే సాటి...?
- ఇప్పటికైనా కట్టుబడి ఉంటారా...?
- వారి చేరిక పార్టీకి బలమా....?వాపా....?
- చేరికపై ద్వితీయశ్రేణి నాయకుల ఆగ్రహం.....?
- వైకాపా తీర్థం పుచ్చుకున్న జంపింగ్ జపాంగ్‌లుపై స్థానికులు సెటైర్లు...?



మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యన్నారాయణ



మాజీ కార్పొరేటర్ గల్లా శ్రీనివాసరావు



నాయకులు పొట్టిమూర్తి

గాజువాక : మనిషి అన్నాక కొంత సీ......నె....ఉండాలి. అవిరెండూ లేని కొంతమంది నల్గురితో కలిసిపోయి మనిషిగా చెలమణి అవుతారు. అయినా సమాజంలో మాత్రం ఎటువంటి గుర్తింపు ఉండదు. కాని రాజకీయనాయకుడిగా సమాజంలో గుర్తింపు పొందాలంటే ఎంతోకొంత సేవా గుణం, ఆదుకునే మనస్తత్వం, పిలిస్తే పలికే వ్యక్తిత్వం ఉండాలి. కాని ఏ గుణం లేని కొంతమంది ఖద్దరుచొక్కా ముసుగులో రాజకీయ పబ్బం గడుపుకుంటూ, పుట్టే ప్రతీ పార్టీలోకి మారుతూ, పూటకొక పార్టీని మార్చుతూ....ఊసరివిల్లిలా రంగులు మార్చుకుంటూ, గోడమీద పిల్లిలా అవకాశవాద రాజకీయాలకు తెరలేపుతున్నారు. అధికారం కోసం అర్రులు చాచుతూ, ఛీ...పోమ్మన్న పంచనచేరేందుకు తహ...తహలాడుతూ చేరాక, సరైన టైంలో వెన్నుపోటు రాజకీయాలు నడుపుతూ నాలుగురాళ్ళు వెనకేసుకుంటున్న జంపింగ్ జపాంగ్‌లపై పారిశ్రామిక ప్రాంతంలో రాజకీయ నాయకులే కాదు....స్థానికులూ... సెటైర్‌లు వేస్తున్నారు. వారి పేర్లు వింటేనే ముక్కున వేలేసుకుంటున్నారు. అయినా జంపింగ్‌జపాంగ్‌లకు ఏమి పట్టనట్లు అన్నీ గు....కి రాసుకొని టింగురంగడులా నలుగురితో కలిసిపోతున్నారు. ఇటువంటి వ్యక్తులను పార్టీలు ఏలా చేర్చుకుంటున్నాయోనని రాజకీయ విశ్లేషకులసైతం విస్తుపోతున్నారు. చేరిపోవడానికి వీరికి... సి...లేకపోతే....చేర్చుకోవడానికి పార్టీలకు సి....లేదా అని కొంతమంది రాజకీయ విశ్లేషకులు విమర్శనబాణాలు సందిస్తున్నారు...... ఇప్పటికైనా కట్టుబడి ఉంటారా....?...లేక.....మరో పార్టీ, మరోనాయకుడి వెంట నడుస్తారా అని ప్రశ్నిస్తున్నారు...?....... వివరాలోకి వెళితే............పారిశ్రామిక ప్రాంతంలో కాంగ్రెస్, తెదేపా పార్టీలకు చెందిన మాజీకార్పోరేటర్ గల్లా శ్రీనివాసరావు, మాజీ డిప్యూటి మేయర్ దాడిసత్యన్నారాయణ, తెదేపాకు చెందిన పొట్టిమూర్తి, కాంగ్రేస్‌కు చెందిన నాయకులు పూండిమల్లేశ్వరరావులు ఆదివారం వైకాపాలో చేరారు. నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో సాక్షాత్తు ఆపార్టీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువా వేసుకొని, వైకాపా తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే..... అయితే వీరిలో మూడు సార్లు కార్పోరేటరుగా ఎన్నికై హ్యాట్రిక్ సాదించిన మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యన్నారాయణకు మంచి పలుకుబడి, రాజకీయ అనుభవం ఉంది. తనసామాజికవర్గం తక్కువగా ఉండడంతో జిల్లా, రాష్ట్ర రాజకీయాలలో పెద్దగా రాణించకపోవండ దురదృష్టం. అయితే తొలిదశలో తెదేపాలో ఉంటూ, సీటు రాకపోవడంతో ఇండిపెండెంట్‌గా కార్పోరేషన్ ఎన్నికలలో కార్పోరేటర్‌గా పోటీ చేసి గెలిచి తరువాత కాంగ్రేస్‌లో చేరి డిప్యూటీ మేయర్ పదవిని కూడా చేసారు. కాని పదవికే ప్రాదాన్యత నివ్వడం, పదవికోసం పార్టీలు మారడం, దుందుడుకుస్వాభావం వలన,రాజకీయనాయకులలో రాజకీయాలలో రాణించలేకపోవడం, స్థానికులలో ఛీదరింపుకుగురికావడమేనేది జగమెరిగిన సత్యం. గతంలో కాంగ్రేస్ నుంచి పోటీ చేసిన మళ్ళా విజయప్రసాద్‌కు మద్దతుగా నిలచి, ఆయనవెంటే కొంతకాలం నడిచారు. అనుకోని కారణాలవలన, కొంతకాలం అజ్ఞాతవాసంలోకి వెళ్ళిపోయినా...మళ్ళీ రాజకీయాలలో చురుకుగా పాల్గొంటూ గత ఎఫ్రిల్ నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ముందువరకు మళ్ళా వెంటే ఉండి.......తనకు సరైన గుర్తింపు లేదని రాత్రికిరాత్రే దాడి పార్టీ ఫిరాయించాడు. రాష్ట్రంలో తెదేపా పవనాలు

వీస్తున్నాయనే ఆశతో వైకాపా ఓడిపోతే తన రాజకీయ జీవితం అంధకారం అవుతుందేమోనని ఊహించుకొని. ఏకంగా విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి మళ్ళాపై విమర్శల వర్షం కురిపించి.... తెదేపా తీర్థం పుచ్చుకున్నాడు. తెదేపాలోని స్థానిక నాయకులు ఛీ....ఛీ...పో..అన్న సాక్షాత్తు పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు చేతులమీదుగా ఎమ్మెల్యే గణబాబు సమక్షంలో తెదేపా కండువా కప్పుకున్నాడు. అక్కడితో ఆగకుండా జిల్లాలోని తెదేపా నాయకులకు మద్దతుగా ఎన్నికలలో ప్రచారం చేసి, పశ్చిమలో గణబాబు వెంట నడిచి పార్టీ విజయానికి కృషి చేసారు. అయితే రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి రావడంతో కథ అడ్డం తిరిగింది. అనుకున్నదొక్కటి...జరిగిందొక్కటి కావడంతో .....మళ్ళీ షేమ్ సీన్....ఊరరవిల్లి అవతారం.. .వైకాపా పెద్దలతో మంతనాలు... ఆ..పార్టీలోకూడా ద్వీతీయ శ్రేణులు స్వాగతించకపోయినా గత్యంతరంలేక వైకాపా తీర్థ పుచ్చుకుండడంపై సర్వత్ర విమర్శలవెల్లువెత్తున్నాయి. అప్పుడెందుకు పార్టీని వీడారు....? ఇప్పుడెందుకు పార్టీలోకి వచ్చారని....? కొంతమంది నాయకులు గుసగుసలాడు కుంటున్నారు. ఇదేమి కొత్తకాదు గతంలో ప్రజారాజ్యం, కాంగ్రేస్, తెదేపా ఇలా ప్రతీ పార్టీ కండువాలను నిమిషాల్లో మార్చుకునేందుకు ఆయనదగ్గర అన్ని కండువాలు రడీగా ఉంటాయని సొంతపార్టీలోనే కొంతమంది రాజకీయ నాయకులు, ప్రతిపక్షవర్గం విమ

ర్శనబాణాలు సందిస్తున్నారు. ఇదిలావుంటే మరోమాజీ కార్పోరేటర్ గల్లా శ్రీనివాసరావు గత ఎన్నికలలో కాంగ్రెస్ నుంచి తెదేపాకు మారి గణబాబు వెంట నడిచాడు. అక్కడ సరైన గుర్తింపులేక పార్టీని వీడాడు. అయితే రాష్ట్రరాజకీయాలు ఒక్కసారి మారడంతో తిరిగి వైకాపా పంచన చేరాడు. రానున్న కార్పోరేషన్ ఎన్నికలలో పోటీచేసేందుకు సీటు కొట్టేయాలని పావులు కదుపుతున్నాడు. ఎన్నికల సమయంలో ప్రత్యక్షమై మొగ్గున్న పార్టీవైపు దూకి రాజకీయాలుచేయడం ఆయనకి కొత్తేమి కాదని పలువురు విమర్శిస్తున్నారు. మరోనాయకుడు పొట్టిమూర్తి పార్టీలు మారడంలో తను కూడా అనర్హుడు కాదు అన్నరీతిలో పొట్టిమూర్తి కథనడుస్తుంది. మాజీ ఎమ్మెల్యే మళ్ళా వెంట ఉండి ఒక వెలుగు వెలిగి చివరకు చెయ్యిచ్చి వెనుదిరగడంతో అప్పట్లో చర్చనీయాంశం. తెదేపాలో కొనసాగుతూ గత జీవీయంసీ ఎన్నికలలో పార్టీ టికెట్టును కూతురుకి ఇప్పించుకొని కార్పోరేటర్‌గా గెలిచిన తరువాత జరిగిన పరిస్థితులమేలుకోసం తెదేపాకు మొండిచెయ్యిచూపి కార్పోరేటర్‌గా ఉన్న తన కుమార్తెను కాంగ్రేస్ లో చేర్పించి అప్పటి కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న మళ్ళ వెనుక అడుగులు వేసాడు. మళ్ళ అంటే మూర్తి.....మూర్తి అంటే మళ్ళ అన్నంతలా దూసుకుపోయే విషయం అందరికి తెలిసిందే. అయితే ఏంజరిగిందో.....మళ్ళకు మొండి చెయ్యిచూపి తెదేపాలో జంపైయ్యాడు. వీరిమద్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమనే పరిస్థితి... మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలవరకు మళ్ళ దగ్గరకుకూడా చేరనీయకపోవడం గమనార్హం...?తెదేపాలో సరైన గుర్తింపు లేకపోవడంతో పొట్టిమూర్తి కథ మళ్ళీ మొదటికే వచ్చింది. ఇంకేముంది......మళ్ళీ సీన్ రిపీట్..ఈసారి వైకాపాలోని పెద్దనాయకులతో మంతనాలు...బేరసారాలు...చివరకు వైకాపా తీర్థం. ఇంతవరకు బాగానే ఉంది...కాని ఇటువంటి నాయకులను పార్టీలోకి చేర్చుకుంటే మేలా.....కీడా.....దీనిపై పార్టీపెద్దలు ఆలోచించుకోవలసిన అవసరంఉందని సొంతపార్టీలోనే గుసగుసలు.. .....ఎన్నికల ముందు వైకాపాకు వ్యతిరేకంగా పని చేసి పార్టీ అభ్యర్థి గెలుపుకు తూట్లు పొడిచిన విషయం తెలిసుండికూడా పార్టీ తీర్థం ఎందుకిచ్చారోనని..అదీ మళ్ళ దగ్గరుండి మళ్ళ సమక్షంలో పార్టీలోచేర్చుకోవడంపై పార్టీలోని కొంతమంది నాయకులకే మింగుడుపడని పరిస్థితి. చేరికలో వారికిరాజకీయ లబ్ది ఉందని, రానున్న కార్పోరేషన్ ఎన్నికలకు గురిపెట్టారని, సీటు సంపాదించి కార్పోరేటర్‌గా ఈజీగా గెలవ వచ్చుననే దురుద్ధేశంతో పార్టీలో చేరారని, ఈ విషయాన్ని పార్టీ పెద్దలకు కొంతమంది చెవులో ఇళ్ళుకట్టుకొని చెప్పినా.. వినే నాధుడు లేకపోయారని కొంతమంది వైకాపా నాయకులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. నిన్నమొన్నటివరకు తమపై

బురదజల్లిన వారిని పార్టీలో చేర్చుకుంటే వారితో కలిసినడవాలంటే చాల ఇబ్బందులు ఎదురౌతాయని కొంతమంది వైకాపా నాయకులు మదనపడుతున్నట్లు తెలుస్తుంది. అవసరమైతే తామే పార్టీనుంచి బయటికి వెళ్ళేందుకు రంగం సిద్దం చేసుకుంటామని అనుకున్నట్లు సమాచారం. ఇప్పటికే కొంతమంది భాజపా పెద్దలతో మాట్లాడి పచ్చకండువా వేసుకునేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. ప్రధానంగా వారి చేరికపై మేలు కన్నా కీడే జరుగుతుందని, పార్టీ పెద్దలు మరోసారి అలోచించాలని కొంతమంది వ్యతిరేకతను బయటపెట్టేందుకు సిద్దపడుతున్నారు. దీనిపై ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతంలోని కొంతమంది వైకాపా నాయకులు కినుక వహించినట్లు తెలిసింది. వారి చేరిక బలంకాదు....వాపు అని పార్టీ పెద్దలు గుర్తించాలని కోరుతున్నారు. ఏది ఏమైన ఇటువంటి ఊసరవిల్లుల పై పార్టీలు జాగ్రత్తవహించాలని...రాజకీయనాయకులంటే గౌరవం పెరిగే విధంగా పార్టీలు ప్రోత్సహించాలని, సమాజంలో మంచిగుర్తింపుఉన్న నాయకులను ప్రోత్సహిస్తే ద్వితీయ శ్రేణినాయకులకు ఉత్సాహం వస్తుందని, తద్వారా పార్టీ విజయానికి తోడ్పాటౌతుందని ఇది గుర్తించిన పార్టీలు విజయంతో దూసుకుపోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**దీనిపై మాజీ డిప్యూటీ మేయర్‌ని వివరణ కోరగా.......**తాను మారింది పార్టీ ప్రయోజనాలకేనని, తన స్వలాభం కోసం కాదని గతంలో వైకాపాను వీడింది కేవలం మళ్ళా తనపై అనుమానం పెట్టుకోవడంవలన పార్టీ మారవలసి వచ్చిందని, ఇప్పుడు అటువంటిదేమి లేదని, పార్టీ పెద్దలు ఏది ఆదేశిస్తే అలా నడిచేందుకు సిద్దమై పార్టీలోకి చేరినట్లు తెలిపారు. తను కార్పోరేటర్‌గా సీటు ఆశించడం లేదని ఆయన అభిప్రాయాన్ని తెలిపారు.

***మాజీ కార్పోరేటర్...గల్లాశ్రీనివాసరావు వివరణకోరగా......***తాను తెదేపాలోకి చేరినా జగన్‌పాలన, విజయసాయిరెడ్డి సేవలను ఇష్టపడి తిరిగి వైకాపా తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు.

***పొట్టిమూర్తిని వివరణకోరగా......***తాను మొదటినుంచి తెలుగుదేశంలో ఉండేవాడినని మాజీ ఎమ్మెల్యే మళ్లా విజయప్రసాద్ కోరిక మేరకు అప్పటిలో కాంగ్రేస్‌పార్టీలో చేరానని, అయితే మళ్ళా వైకాపాలో చేరిన పిదప తను పార్టీని వీడి తిరిగి తెదేపా లోకి జంపైయ్యానని, అయితే ఇప్పటి పరిస్థితిలలో వైకాపాయే మెరుగైనపాలన అందించగలదని నమ్మి, మళ్ళాపై ప్రేమతో తిరిగి వైకాపా కండువా కప్పుకున్నానని తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

### అధికరణం రద్దు

రెండవసారి కూడా భారీ మెజారిటీతో అధికారానికి వచ్చిన బీజేపీ తాము కోరుకుంటున్న రీతిలో రాజ్యాంగంలోని జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తున్న 370 అధికరణాన్ని రద్దుచేసింది. భారత రాజ్యాంగం జమ్మూకశ్మీర్‌కు వర్తించేవిధంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉత్తర్వు జారీచేయడంతో ఈ అధికరణం రద్దయింది. రాష్ట్రాన్ని విభజించి జమ్మూకశ్మీర్‌ను, లడాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చే బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రకారం- జమ్మూకశ్మీర్‌కు శాసనసభ ఉంటుంది కానీ, స్వభావరీత్యా కేంద్ర పాలిత ప్రాంతమైనందువల్ల పరిమిత అధికారాలు మాత్రమే ఉంటాయి. బీజేపీ ఈ బిల్లును రాజ్యసభలో ఆమోదించుకున్న నేపథ్యంలో తమకు మెజారిటీ ఉన్న లోక్‌సభలో నెగ్గుకురావడం కష్టమేమీ కాదు. బీజేపీ ఎంతోకాలంగా కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370 అధికరణాన్ని రద్దుచేయాలనే వాదనను వినిపిస్తున్నది. కానీ జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని విభజించడంతో పాటు రాష్ట్ర హోదాను కూడా రద్దుచేయ నిర్ణయించడం అనూహ్య పరిణామం. స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఐదువందలకు పైగా సంస్థానాలున్నాయి. ప్రపంచయుద్ధాల మూలంగా రూపుదిద్దుకున్న ప్రజాస్వామిక భావజాలం, అంతర్జాతీయ న్యాయ సూత్రాలు బలపడి ఉన్న నేపథ్యంలో చిన్నదేశాలను విలీ నం చేసుకోవడానికి కూడా భారత్ ఆచితూచి వ్యవహరించవలసి వచ్చింది. దేశం అనేక సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యల తో క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నది. అయినా ఎంతో చతురతతో హైదరాబాద్ స్టేట్‌తో పాటు వందలాది సంస్థానాలను భారత్‌లో విలీనం చేయించడంలో నెహ్రూ ప్రభుత్వం సఫలమైంది.

జమ్మూకశ్మీర్ విషయంలో మోదీ ప్రభుత్వ కఠినవైఖరిని బీజేపీ నాయకులు చరిత్రాత్మకమైనదిగా, సాహసోపేతమైనదిగా అభివర్ణిస్తున్నారు. అయితే దీనిపై విమర్శలు కూడా ఉన్నాయి. భిన్న రాజకీయపక్షాలతో సంప్రదింపులు జరుపకుండా ఏకపక్షంగా వ్యవహరించిందనేది ఒక విమర్శ. రాష్ట్రంలో బలగాలను భారీగా మోహరించి, రాష్ట్రంలోని రాజకీయపక్షాల నాయకులను గృహ నిర్బంధంలో పెట్టి కీలక నిర్ణయాలను అమలుచేయడం వల్ల అంతర్జాతీయ సమాజానికి ఎటువంటి సంకేతాలు పోతాయనేది కూడా గమనార్హమే.

జమ్మూకశ్మీర్‌ను ఆక్రమించుకోవాలని పాకిస్థాన్ సైన్యాలు చొచ్చుకురావడంతో భారత్ కూడా రంగంలోకి దిగింది. జమ్మూకశ్మీర్ పాలకుడు రాజా హరిసింగ్‌తో విలీన ఒప్పందం మీద సంతకం చేయించుకోగలిగింది. కానీ ప్రత్యేక పరిస్థితుల్లో కొన్ని నిబంధనలు తప్పలే దు. 370 అధికరణం ఆ విధంగా వచ్చిందే. షేక్ అబ్దుల్లాతో ఒప్పందంతో పాటు పలు సందర్భాల్లో చర్చలు అంగీకారాలు కూడా జరిగాయి. అయితే ఈ మధ్య కాలంలో రెండు ముఖ్యమైన పరిణామాలు సంభవించా యి. ఒకటి జమ్మూకశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి ఆచరణలో బలహీనపడుతూవచ్చింది. జమ్మూకశ్మీర్‌లోని రాజకీయ నాయకత్వం భారత రాజకీ య వ్యవస్థతో కలిసిపోయింది. కశ్మీర్ సమాజం కూడా గతంతో పోలిస్తే భారత ప్రజాస్వామిక వ్యవస్థకు అలవాటు పడినప్పటికీ, అడపాదడ పా సంక్షోభాలు వచ్చి రాజకీయ ప్రక్రియ దెబ్బతిన్నది. ఇందుకు కేంద్రంలోని నాయకులు చేసి న తప్పిదాలు కూడా కొంత కారణం. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం అనేక సందర్భాల్లో కశ్మీర్‌లో ప్రశాంతతను నెలకొల్పి మళ్ళా రాజకీయ ప్రక్రియ సాగేలా చేయడంలో విజయవంతమైంది. కానీ ఒక దశలో కశ్మీర్ ప్రాతినిధ్య శక్తులు దెబ్బతినడంతో, పాకిస్థాన్ ప్రేరేపిత వేర్పాటువాదశక్తుల ప్రాబల్యం పెరిగిపోయింది. కశ్మీర్‌ను భారత ప్రధాన స్రవంతిలో భాగం చేసుకోవడం కేంద్ర నాయకుల పాలనాదక్షతకు సవాలుగానే మిగిలింది. జమ్మూకశ్మీర్ విషయంలో మోదీ ప్రభుత్వ కఠినవైఖరిని బీజేపీ నాయకులు చరిత్రాత్మకమైనదిగా, సాహసోపేతమైనదిగా అభివర్ణిస్తున్నారు. అయితే దీనిపై విమర్శలు కూడా ఉన్నాయి. భిన్న రాజకీయపక్షాలతో సంప్రదింపులు జరుపకుండా ఏకపక్షంగా వ్యవహరించిందనేది ఒక విమర్శ. రాష్ట్రంలో బలగాలను భారీగా మోహరించి, రాష్ట్రంలోని రాజకీయ పక్షాల నాయకులను గృహ నిర్బంధంలో పెట్టి కీలక నిర్ణయాలను అమలుచేయడం వల్ల అంతర్జాతీయ సమాజానికి ఎటువంటి సంకేతాలు పోతాయనేది కూడా గమనార్హమే. వాజపేయి ప్రభుత్వంతో సహా ఇప్పటివరకు ఎవరు అధికారంలో ఉన్నా సాంత్వన ద్వారానే ప్రశాంత పరిస్థితులను నెలకొల్పారు. ఇప్పుడు మోదీ- అమిత్ షా కఠిన విధానం చేపట్టగానే సరిపోదు. తద్వారా జమ్మూకశ్మీర్ సమస్యను పరిష్కరించి చూపాలె. పక్కనే పాకిస్థాన్ వేర్పాటువాదులను ఉసిగొలుపుతూ ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో తలదూర్చిన అమెరికా మధ్యవర్తిత్వం వహిస్తానంటున్నది. కశ్మీర్ ప్రజల మెప్పు పొందడం ద్వారానే విదేశీ శక్తులను దూరంగా పెట్టగలం.

## షెడ్యూల్డ్ కులాలకు సచివాలయ ఉద్యోగాలలో వయో పరిమితి పెంచాలి - రాజశేఖర్



శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో మంగళవారం జరిగిన రాష్ట్ర బీసీ సంఘం సమావేశంలో జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సత్తారు.రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీస్తున్న సచివాలయం ఉద్యోగాలలో బీసీ,ఎస్టీ,ఎస్సీ లకు ఇపుడు ఇస్తున్న వయో పరిమితి 18 సంవత్సరములు నుండి 44 సంవత్సరముల వయో పరిమితిని మరోక ఐదు సంవత్సరములు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పత్రికా ముఖంగా కోరారు.అయితే గత ప్రభుత్వ హయాంలో ఒక్క ఉద్యోగము కూడా భర్తీ చేయకపోవడం వలన రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందన్నారు.కాబట్టి గౌ.ముఖ్యమంత్రి వర్యులు వెనుకబడిన కులాలకు వయో పరిమితిని పెంచినట్లయితే చాలా వరకు నిరుద్యోగ సమస్య ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జయరామ్,కిరణ్,ప్రచార కార్యదర్శి రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## విమ్స్‌కు హేమలత సేవలు ప్రశంసనీయం



విశాఖపట్నం : విమ్స్ నందు హెడ్ నర్స్ మరియు నర్సింగ్ సూపరింటెండెంట్ ఇంచార్జ్ గా భాద్యతలు నిర్వార్తించి పదోన్నతి పొందిన జి. హేమలత మంగళవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విమ్స్ డైరెక్టర్ డా. కడలి సత్యవర ప్రసాద్ మాట్లాడుతూ శ్రమించి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని, విమ్స్ కు ఆమె చేసిన సేవలను కొనియా డారు. కొత్తగా నర్సింగ్ సూపరింటెండెంట్ ఇంచార్జ్ గా భాద్యతలు చేపట్టిన డి. లక్ష్మికి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. భవాని రావు, ఆర్. ఎం. ఓ. డా. చక్రవర్తి, డా. రామకృష్ణ, ఆఫీస్ సూపరింటెండెంట్ మూర్తి మరియు విమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోపిదేవి మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలి



విశాఖపట్నం : రాష్ట్ర మత్స్య మరియు పశు సంవర్ధక శాఖ మంత్రి మరియు విశాఖ ఇన్చార్జ్ మంత్రి అయినటువంటి మోపిదేవి వెంకట రమణ రావు జన్మదిన వేడుకలు విశాఖపట్నం, ఫిషింగ్ హార్బర్, మత్స్య శాఖ ఆఫీస్ లో ఆంధ్రప్రదేశ్ మత్స్యకార యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మత్స్యకార నాయకులు, మాజీ కార్పొరేటర్ బుడ్డా నీలకంఠం విచ్చేసారు.

ఈ కార్యక్రమంలో మంత్రి శుభాకాంక్షలు తెలుపుతూ మత్స్య శాఖ ఏ డి లక్ష్మణరావు, మత్స్య శాఖ సిబ్బంది, మత్స్యకార నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి మంత్రి శు భాకాంక్షలు తెలుపుతూ మత్స్యశాఖ అభివృద్ధి పదంలో నడుపుతున్న టువంటి మోపిదేవి మరిన్ని జన్మదినాలు జరుపుకుని పేదలకి ప్రజలకి సేవ చేస్తూ అందరి మన్ననలు తో ఆయురారోగ్యాలతో జీవించాలని ఏ డి లక్ష్మణ్ రావు కోరారు. మాజీ కార్పొరేటర్ బుడ్డా నీలకంఠం మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలని నిత్యం తపించే మోపిదేవి వెంకట రమణ రావు విశాఖ ఇన్చార్జి మంత్రిగా రావడం మా మత్స్యకారులు, విశాఖ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని చెప్పి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకార యువజన సమాఖ్య అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్, మత్స్యకార నాయకులు కంబాల షణ్ముఖ్, దౌలపల్లి దాస్, చొక్కా భాస్కర్ రావు, చొక్కా అప్పారావు, కర్రి ఎర్రయ్య మిగతా మత్స్యకార నాయకులు, మత్స్య శాఖ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## వాలంటీర్లు సత్ప్రవర్తన కలిగి పథకాలు అందజేయాలి

### ప్రభుత్వ విప్ మాడుగల నియోజకవర్గ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి : గ్రామ వలంటీర్లుగా ఎంపికైన వాలెంటీర్లు సత్ప్రవర్తన కలిగి మీకు అప్పగించిన బాధ్యతను విస్మరించకుండా గ్రామాలలో అమలయ్యే విధంగా కృషి చేయాలని ప్రభుత్వ విప్ మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామ వాలంటీర్ల శిక్షణా తరగతులను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంతవరకు ప్రజలు తమకు కావలసిన ప్రభుత్వ సేవలు పొందటానికి కార్యాలయాల చుట్టూ తిరిగి వలసి వచ్చేది అని ప్రస్తుత ప్రభుత్వం ప్రజల వద్దకు ఈ సేవలను అందించే విధంగా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నవరత్న పథకాలను ప్రజలకు చేరేలా ప్రతి ఒక్క వాలంటీరు బాధ్యతతో పనిచేయాలని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం వ్యవహరించకుండా తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని సూచించారు.అనంతరం ఎంపిడిఒ సిహెచ్. సుబ్బలక్ష్మి మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాలపైన శిక్షకులతో వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని దీనిలో భాగంగా స్వచ్ఛ భారత్ మహిళా సంఘాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు,తహశీల్దార్ జె. రమేష్ బాబు,వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కర్రి సత్యం, యువజన విభాగం అధ్యక్షులు బూరె. బాబురావు ,వరదారెడ్డి లలితా నాయుడు,చల్లా తాతయ్యలు ,వరదపురెడ్డి సింహాచలం నాయుడు (డాక్టర్) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతీ మొక్కా బతకాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్



విజయనగరం : నాటిన ప్రతి మొక్క బతకాలని, దీనికోసం సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. హరిత విజయనగరం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఫోర్ట్ సిటీ స్కూల్ రోడ్డు డివైడర్‌లో, రైల్వే న్యూ కాలనీ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ ప్రత్యేకాధికారి డా.ఎం.హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ పచ్చని మొక్కలు, వృక్షాలతో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అందరికీ ఆరోగ్యం ఉంటుందన్నారు. హరితహారంతో భవిష్యత్ తరాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నాటిన ప్రతి మొక్కను బతికించాలని, అవి చెట్లుగా పెరిగినప్పుడే కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. మొక్కబడిగా మొక్కలు నాటి వదిలేయడం తమ ఉద్దేశ్యం కాదని, నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను తీసుకునేలా ప్రజలను భాగస్వాములను చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. వృక్షాలు ఎక్కువగా వుంటేనే వాతావరణంలో సమతుల్యత ఏర్పడి, సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. కావున ప్రతీ ఇంటివద్ద, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను విరివిగా పెంచాలని పిలుపునిచ్చారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రతీ ఇంటికి మొక్కలను అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని పర్యావరణ పరిరక్షణకు తమవంతు బాధ్యతను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. మొక్కలు పెంపకం, వర్షపునీటి సంరక్షణ, ప్లాస్టిక్ నిషేదంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ కనకమహాలక్ష్మి, పోలీసు శిక్షణా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మెహర్‌బాబా, సోషల్ ఫారెస్టు అధికారి బి.జానకీరామ్, రేంజర్ రాజశేఖర్, రైల్వే శాఖ అధికారులు రమణ, రామారావు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఫోర్ట్ సిటీ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఉచిత పంటల బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ : రాష్ట్రంలో ప్రకృతి వైపరిత్యాల మూలంగా రైతులకు జరిగే నష్టాల నుండి ఆదుకొనే విధంగా అమలుచేస్తున్న వై.ఎస్.ఆర్.పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయం, సహకార శాఖామత్యులు కురసాల కన్నబాబు కోరారు. మంగళవారం కాకినాడ రమణయ్యపేటలో మంత్రి నివాసంలో వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ బీమా పథకం ద్వారా ఈ ఖరీఫ్ సీజన్ నుండి 22 పంటలకు బీమా వర్తించేలా అమలు జరుగుతుందన్నారు. ఈ బీమా కు రైతులందరు తరుపున ప్రిమియాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 56 లక్షల హెక్టార్ల పంట భూమి పై 76 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రభుత్వం నోటిఫై చేసిన పంటలకు కేవలం ఒక్క రూపాయి జమ చేసి ఈ బీమా సదుపాయాన్ని పొందవచ్చునన్నారు.

## జాతీయ స్కాలర్ షిప్ ఎగ్జామ్ ఆంతే 2019ను ప్రకటించిన ఆకాశ్ ఇనిస్టిట్యూట్



విశాఖపట్నం : దేశవ్యాప్తంగా 186కు పైగా కేంద్రాలతో, డాక్టర్లు, ఐఐటీషియన్స్ కావాలనుకునే వారి కోసం టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసులు అందించడంలో జాతీయ అగ్రగామిగా ఉన్న ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ తన వార్షిక స్కాలర్ షిప్ ఎగ్జామ్ ఆకాశ్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ (ఆంతే) పదో ఎడిషన్ ను ప్రకటించింది. ఈ ఎగ్జామ్ ఈ ఏడాది అక్టోబర్ 20న (ఆదివారం) దేశంలో 24 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో జరుగనుంది. దేశవ్యాప్తంగా జరిగే ప్రైవేటు రంగ అతిపెద్ద పరీక్షల్లో ఒకటిగా ఆంతే, అర్హులైన విద్యార్థులకు 100 శాతం దాకా స్కాలర్ షిప్ పొందే అవకాశాన్ని అందిస్తుంది.డాక్టర్లు, ఐఐటీషియన్స్ కావడంలో తమ ప్రయాణంలో మొదటి అడుగు వేసేందుకు తోడ్పడుతుంది. 9 వ తరగతి నుంచి 12 వ తరగతి దాకా చదువుకునే విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చు. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వస్తున్న స్పందన, డిమాండ్ మేరకు ఈ ఏడాది ఆంతేలో గతంలో మాదిరిగా గాకుండా, 11 మరియు 12 తరగతుల (ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం) విద్యార్థులకు కూడా అవకాశం కల్పించడం జరిగింది. 2010లో మొదటిసారిగా ఇది ప్రారంభమైన నాటి నుంచి ఆకాశ్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ కు సంబంధించి ఆంతే కు 15.61 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఒక్క 2018లోనే 3 లక్షలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు.

## సీజనల్ వ్యాధులపట్ల తస్మాత్‌జాగ్రత్త

- నయం చేసుకునేకన్నా ముందుజాగ్రత్త మంచిది
- కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి
- విశాఖ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉచిత వైద్యశిబిరం



విశాఖ సిటీ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విద్యార్థు లు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి విద్యార్థిను లకు హితవు పలికారు. మంగళవారం ఉదయం స్థానిక విశాఖ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో సుమారు 1500 మంది విద్యార్థినులకు, కళాశా సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను ఉచితం గా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల విద్యార్థులు తగు జాగ్రత్త వహించాలని పేర్కొంటూ అనవసరంగా వర్షంలో తడవడం, బురదలో తిరగడం తదితర కార్యక్రమాల వలన జలుబు, దగ్గు, జ్వరం వంటి వ్యాధులు విస్తరిస్తాయని అన్నారు. వర్షపు నీటిలో కాళ్లు తడియడం వలన నీటిలో ఉండే క్రిమి కీటకాలు పాదాలద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయని, తద్వారా అనేక వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కళావతి మాట్లాడుతూ వ్యాధులు ప్రబలిన తరువాత మనం తీసుకునే వైద్యంకన్నా వ్యాధులు రాకుండా ముందుజాగ్రత్త చర్యలు పాటించడం చాలా మంచిదని విద్యార్థినులకు సూచించారు. వర్షంలో తిరగవలసి వస్తే రైన్‌కోట్ ధరించడం, లేదా గొడుగు వేసుకోవడం వంటివి చేస్తే జలుబు, దగ్గు, జ్వరం కొంతజాగ్రత్త పడవచ్చునన్నారు. విద్యార్థినులు వర్షాకాలంలో బూట్లు ధరిస్తే వర్షపు నీరు కాళ్ల వద్ద నిలువ ఉండి అరిపాదాలు చెమ్మగిల్లే అవకాశం ఉంటుందని, కాబట్టి ముందుజాగ్రత్త చర్యగా అరిపాదాలకు సంబంధిత లేపనాలు.. అంటే ఆయింట్‌మెంట్‌లు వాడడం మంచిదన్నారు. ఈ కాలంలో విద్యార్థులు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల వైద్య నిపుణులు డా. ప్రసాద్ రెడ్డి, డా, టి. అర్చన, డా, పైడి వెంకట సాకేత్, డా, మెట్ట సాయి కిరణ్ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాధ, బోధన సిబ్బంది బి. ఉదయశ్రీ, షేక్ షకీలా, బి. జయమ్మ, బి సౌజన్య, శ్రీనివాస్, గణేష్, మరియు కళాశాల బోధనేతర సిబ్బంది మరియు కళా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ ప్రపంచంలోకి మీనా సీబీఐ ఏజెంట్‌గా...



చెన్నై: బాలనటిగా ప్రేక్షకులకు పరిచయమై.. అగ్ర తారగా వెలుగొందిన నటి మీనా. ఆమె రజనీకాంత్, కమల్‌హాసన్, చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, నాగార్జున ఇలా.. దాదాపు అందరు అగ్ర కథానాయకులతో కలిసి తెరపై సందడి చేశారు. చాలా ఏళ్ల తర్వాత ఆమె తెలుగు సినిమా సాక్ష్యంలో (2018) అతిథిగా కనిపించారు. కాగా ఇప్పుడు మీనా డిజిటల్ సిరీస్‌లో సందడి చేయబోతున్నారు. కరోలిన్ కామాక్షి అనే వెబ్ సిరీస్‌లో నటిస్తున్నారు. వివేక్ కుమార్ కన్నన్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో మీనా సీబీఐ ఏజెంట్ పాత్రను పోషిస్తున్నారు. యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ సిరీస్‌లో ఇటలీకి చెందిన మోడల్ జార్జియా ఆండ్రియానీ కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా సిరీస్ నిర్మాత చిదంబరం నటేశన్ మాట్లాడుతూ.. మేం మీనాను వెబ్ సిరీస్‌కు పరిచయం చేస్తుండటం గర్వంగా ఉంది అని అన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

## ఆధునీకరించిన జాయింట్ కలెక్టర్ ఛాంబరు ప్రారంభం

కాకినాడ : కలక్టరేట్ లో ఆధునీకరించిన జాయింట్ కలక్టర్ ఛాంబరును జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఇటీవల నూతనంగా బాధ్యత చేపట్టిన జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మిశ ఛాంబరు ఆధునీకరించారని, దీనిలో హెచ్.డి. టెక్నాలజీతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి అన్ని సెక్షన్లకు అనుసంధానం చేశారు. దీని ద్వారా ఆయా సెక్షన్ల పని తీరును ఛాంబరు నుంచే జేసి పరిశీలించే ఏర్పాటు చేయడం జరిగింది.

# వాలంటీర్లే దిక్సూచీలు : జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్



విజయనగరం : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు వాలంటీర్లే దిక్సూచీలుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ పిలుపునిచ్చారు. కార్పొరేషన్ పరిధిలోని 1 నుంచి 20 వార్డులకు ఎంపికైన వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక తోటపాలెం గాయిత్రి కళాశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఆగస్టు 15 నుండి వాలంటీర్ల వ్యవస్థను అమలు చేస్తుందన్నారు. వాలంటీర్లు తమ పరిధిలో ఉన్న ఇళ్లకు సంబంధించి పూర్తి సమాచారం ఉంచుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించా లన్నారు. వాలంటీర్లుగా ఎంపికైన వారి స్థానంలో ఇతరులు పనిచేయకూడదని సూచించారు. విధులు సక్రమంగా నిర్వహిం చకపోతే తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉంటుందన్నారు. వాలంటీర్లందరూ సేవాభావంతో పనిచేయాలన్నారు. సామాజిక సంబంధాలు పెంపొందించుకుని తద్వారా వ్యక్తిత్వ వికాశాన్ని పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలు దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా నిజమైన అర్హులకు మాత్రమే లబ్ధిచేకూరేలా వాలంటీర్లు పనిచేయాలన్నారు. మరో ముఖ్య అతిధి శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తూ, వార్డు అభివృద్ధికి తోడ్పడేలా వాలంటీర్ల వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందన్నారు. వాలంటీర్లు ఉద్యోగంలా కాకుండా సేవాభావంతో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం వాలంటీర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పనిచేస్తున్నారని, ముఖ్యమంత్రి ఆశయాలకు అను గుణంగా వార్డు వాలంటీర్లు పనిచేయాలన్నారు. కార్పొరేషన్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ వాలంటీర్లు పూర్తిగా సేవాభావంతో పనిచేసేలా శిక్షణ ఇస్తున్నామన్నారు. వాలంటీర్లు తమ పరిధిలోని ఇళ్లల్లో మహిళా శిశు సంక్షేమం, వ్యవసాయం, గృహనిర్మాణం, ఆరోగ్యం, సంక్షేమ పథకాలు, విద్య తదితర నవరత్నాల పథకాలు అమల్లో భాగంగా బేస్‌లైన్ సర్వే ఆదారంగా సామాజిక, వ్యక్తిగత అవసరాలను గుర్తించాలని పేర్కొన్నారు. అలాగే ఈనెల 15 నుంచి వాలంటీర్లు బాధ్యతలు స్వీకరిం చవలసి ఉంటుందని, వెంటనే తమ పరిధిలోని ఇళ్ల మ్యాపింగ్‌ను పరిశీలిం చుకోవాలని తెలిపారు. ఎక్కడా బంధుప్రీతి, అక్రమాలు, అవినీతి, దళారుల ప్రమే యం లేకుండా వాలంటీర్లు విధులు నిర్వహించాలన్నారు. వాలంటీర్ల వ్యవస్థ భవి ష్యత్‌లో ప్రభుత్వ పాలనలో కీలకం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కేతన్ గార్గ, అసిస్టెంట్ కమిషనర్ కనకమహాలక్ష్మి, వాలంటీర్ల శిక్షణా కోఆర్డినేటర్లు డి.వెంకటప్పయ్య, వి.తనుజ్, ఎం.జగదీష్, విజయనగరం కార్పొరేషన్‌కు సంబంధించిన మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

# బీపీఎస్‌కు మరో ఛాన్స్ : నెలాఖరు వరకు గడువుపొడిగిస్తూ జీవో



విజయనగరం : అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించడానికి ఉద్దేశించిన బీపీఎస్(బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం) పథకాన్ని మరోసారి పొడిగించారు. ఈ ఏడాది జనవరి 4న బీపీఎస్ పథకాన్ని ప్రకటించారు. దీనికి జీవో ఎంఎస్ నెం.14ను విడుదల చేసింది. వాస్తవానికి ఈ పథకం గడువు జూలై 10వ తేదీతో ముగిసింది. సర్వర్లు సరిగా పని చేయకపోవడం.. ఇత రత్రా కారణాలతో చాలా మంది బీపీఎస్‌ను వినియోగించుకోలేకపోయారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తాజాగా బిపిఎస్‌కు గడువుపొడిగిస్తూ జివో విడుదల చేసింది. నెలాఖరు వరకు బీపిఎస్ కింద దరఖాస్తులు చుసుకునే అవకాశం కల్పించింది. ఈసారి బీపిఎస్‌కు స్పందన రావచ్చని భావిస్తున్నారు.

CHANGE OF NAME
I, MADIMI DEVENRANADH
S/O. MADIMI BHASKARA RAO
Resident of
D.NO. 11-2-28,
ASAPU VEEDHI
PATHA BUS STAND
VIZIANAGARAM DISTRICT, AP
do hereby declared that
changed my old name
MADIMI DEVENRANADH
to new name
MADIMI DEVENDRANADH
request all to consider
my name
MADIMI DEVENDRANADH
S/O. MADIMI BHASKARA RAO

డ్రైవింగ్ లైసెన్స్ పడిపోయినది
యానాం దరియలతిప్పకు చెందిన గనిపల్లి మాధవ వెంకట రెడ్డి సాయి, S/o. సత్యనారాయణకు చెందిన డ్రైవింగ్ లైసెన్స్ నెం. పివై 04 20170000456 పడిపోయినది. జూలై 30వ తేదీన దరియలతిప్ప నుండి మోటారు సైకిల్‌పై యానాం వస్తుండగా ఏటిగట్టు రోడ్డు మార్గంలో పరంపేట వద్ద పడిపోయింది. ఇది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.
గనిపల్లి మాధవ వెంకట రెడ్డి సాయి,
S/o. సత్యనారాయణ
డోర్ నెం. 5-3-094
దరియలతిప్ప
యానాం.
సెల్ నెం:8186004237

## 80 కేజీల గంజాయి పట్టివేత - ఒకరు అరెస్ట్, మరొకరు పరారీ



అనకాపల్లి : విశాఖ ఏజెన్సీలో మామిడిపల్లి గ్రామం నుంచి కారులో అక్రమంగా తరలిస్తున్న 80 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజు సిఐ ఉపేంద్ర తెలిపారు. ముందుస్తూ సమాచారం మేరకు అసిస్టెంట్ సూపరిం టెండెంట్ ఎస్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్ సిఐ కె. రామరాజు, ఎక్సైజు సిబ్బంది గంజాయి తరలిస్తున్న వాహనాన్ని వెంబడించగా విషయం తెలుసు కున్న గంజాయి అక్రమ రవాణాదారులు వాహనాన్ని అధిక వేగంతో నడిపారు. అయితే సదరు వాహనం రెండు టైర్లు పేలిపోవడంతో మండలంలోని మార్చారు జంక్షన్ వద్ద బోల్తా పడింది. ఇంతలో వాహనాన్ని వెంబడిస్తున్న తాము వాహనాన్ని, అక్రమ రవాణాదారుని, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ గంజాయి 80 కేజీలు ఉంటుందని తెలిపారు. గంజాయి తరలిస్తున్న పెందుర్తి మండలం ప్రహ్లాదపురం గ్రామానికి చెందిన ఎం. రాజేష్ ను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామని మరోక ముద్దాయి. ఎ. రాజ్‌కుమార్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఎక్సైజు పోలీసులు తమ వాహనాన్ని వెంబడిస్తున్న విషయం తెలుసుకున్న గంజాయి అక్రమ రవాణాదారులు తమ నుంచి తప్పించుకొనే ప్రయత్నంలో వారి వాహనం రెండు టైర్లు పేలిపోవడంతో బోల్తా పడి పాక్షికంగా దెబ్బ తిన్నట్లు సి.ఐ. ఉపేంద్ర తెలిపారు.

## వైభవంగా సుదర్శనాళ్వార్ తిరునక్షత్రోత్సవం



విజయనగరం : స్థానిక సంతపేటలోని శ్రీజన్నాథస్వామి వారి ఆలయంలో మంగళవారం శ్రీసుదర్శన ఆళ్వార్ దివ్యతిరునక్షత్ర మహోత్సవం వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం ద్రవిడవేదపండితులు జిఏవి జగన్నాథాచార్యులు నిర్వహణలో అర్యకులు వెంకట రమణాచార్యులు సుదర్శన చక్రాళ్వా రులకు స్నపకం, సహస్రనామార్చాన, సుదర్శన కవచం, శతకం, షట్కం, పారాయణచేసి ప్రసాదం నివేదించారు. మంగళవారం కర్కాటకరాశిలో సూర్య భగవాడును ఉండగా చిత్తా నక్షత్రం కలిసి రావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం సిబ్బంది, కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

In the Hon'ble Court of the XIth Addl. Dist Judge
at Visakhapatnam.
OP 854/18
Between:
AP Govt. Nurses Association ...Petitioner
And :
G.Santhamma
T.Gopala Krishna ...Respondents
NOTICE
R2
T.Gopala Krishna
Former State General Secretary
AP PAO Employes Association
opp. Dayal Apartments, Official Colony
Maharanipeta, Visakhapatnam.
పై నెంబరు కేసును, Election notification Dtd 25-09-2018 ను declare చెయ్యమని మరియు perminent injunction నిమిత్తం దాఖలు చెయ్యగా సదరు కేసు నందు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీకు చేరని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం తే:13-08-2019దీని వాయిదా అయి ఉన్నది. కావున తే:13-08-2019దీన ఉ10:30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్ష మందు తీర్మాణించడమగును.
(By Court Order)
Sri.R.S.J.Dharma Raju
Advocate
Visakhapatnam.
Cell : 7981791878

## వరద సహాయ పనుల్లో ఫైర్‌మెన్ సేవలు

కాకినాడ : జిల్లాలో భారీ వర్షాల మూలంగా సంభవించిన గోదావరి వరద సహాయ కార్యక్రమాల్లో అగ్నిమాపక శాఖకు చెందిన ఫైర్ మెన్లు విస్తృత సేవలు అందిస్తున్నారని రాష్ట్ర ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ ఎ.ఆర్.అనురాధ తెలిపారు. జిల్లాలో జరుగుచున్న వరద సహాయక పనుల పై జిల్లాకలక్టర్ డి.మురళీధర్‌రెడ్డి, ఎస్.పి. అద్నాన్ నయీమ్ అస్మీతో కలక్టరేట్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గోదావరి వరదలు మొదలు అయినప్పటి నుండి 150 మంది ఫైర్ మెన్లు వరద సహాయ పునరావాస కార్యక్రమాలలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ పనుల్లో పాల్గొంటున్న ఫైర్ మెన్లకు అవసరమైన దోమ తెరలు, ఇతర సదుపాయాలు కల్పించాలని ఆమె సూచించారు. జిల్లాలో వరద సహాయక పనులను కలెక్టరు మురళీధర్ రెడ్డి తెలియజేస్తూ గోదావరి వరదలు మూలంగా దేవీపట్నం మండలంలోని గ్రామాల్లో 6 వేల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు చేర్చే పనుల్లో సిబ్బంది నిమ్నమై ఉన్నారన్నారు. పోలవరం ప్రోజెక్ట్ బాధితులకు సహాయ పునరావాస పనులను వరద నీరు తగ్గిన వెంటనే చేపట్టి పూర్తి చేస్తామన్నారు. వరద బాధితులకు అవసరమైన టార్పాలిన్లు పంపిణీ చేయడం కూడా జరిగిందని కలక్టరు తెలిపారు. వరద సహాయక కార్యక్రమాలలో ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్., బృందాలు పాల్గొంటున్నాయన్నారు.

# వాలంటీర్లు బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి

### నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్



వాలంటీర్ల శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : గ్రామ వాలంటీర్లు బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ కోరారు. మంగళవారం నర్సీపట్నం మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్ల శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేసే సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతీ లబ్ధిదారునికి చేరవేయడంలో బాధ్యతగా పని చేయాలని కోరారు. ఒక్కో వాలం టీర్లకు 50 కుటుంబాలను అప్పగించామని, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆ కుటుంబాలకు అవసర మయ్యే పథకాల వివరాలను కూడా వాలంటీర్లు తెలుసుకోవాలని అన్నారు. అనంతరం నవరత్న పథకాలు, వాలంటీర్ల విధులకు సంబంధించిన పుస్తకాలను ఎమ్మెల్యే గణేష్ అధికారులు ఆవిష్కరించారు.

ఈ శిక్షణా కార్య క్రమంలో డిఎల్ పిఒ శిరీషారాణి, ఎంపిడిఒ ఎన్.జయమాధవి, వైసీపీ నర్సీ పట్నం మండల అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో వాలంటీర్లు పాల్గొన్నారు.

# 11న వెలమ సంక్షేమ సంఘం హడక్ కమిటీ ఏర్పాటు



విశాఖపట్నం : విశాఖ వెలమ సంక్షేమ సంఘం హడక్ విశాఖపట్నం వెలమ సంక్షేమ సంఘం (సెంట్రల్ ఆర్గనైజేషన్ కమిటీ) ఈనెల 11వ తేదీన హడక్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కన్వీనర్ లగుడు సత్యనారాయణ, కాపరపు శివుడు నాయుడు, గంటా అప్పలనాయుడు తెలిపారు. ఆదివారం వెలమ సంక్షేమ సంఘం కార్యాలయంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన 12 వార్డుల నుంచి కమిటీలో తీసుకున్నట్లు తెలిపారు. ఆ రోజున 12 వార్డుల్లో ఉన్న పెద్దలు సూచనలు, ప్రస్తుత కమిటీలు ఉన్న పెద్దల సూచనలు, సలహాలు తీసుకొని హడక్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

మాజీ అధ్యక్షులు నరవ రాంబాబు వెలమ సంక్షేమ సంఘానికి సంబంధించిన అన్ని రికార్డులను కమిటీకి అప్పగించారు.

ఈ కార్య క్రమంలో సంఘం పెద్దలు నరవ రాంబాబు, చీకటి సత్య నారాయణ, అల్లు గౌరునాయుడు, ఎర్రా సన్యాసి నాయుడు, బేతా బానోజీరావు, పైలా సన్నిబాబు, యడ్ల సత్య నారాయణ, సింగంపల్లి రామారావు, విఎస్ నాయుడు, కాపరపు తిరుపతిరావు, సత్యనారాయణ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నేటి నుంచి చందమామ చిల్డ్రన్స్ వెల్ఫేర్ సొసైటీ ఎగ్జిబిషన్



విశాఖపట్నం : పేద, అనాధ పిల్లల సహాయార్థం ఈనెల 7,8 తేదీల్లో రామనగర్ లయన్స్ క్లబ్ హాలులో ఉదయం 9 నుంచి రాత్రి 9.30 వరకు రెండురోజుల పాటు వివిధ వస్త్ర, గృహోపకరణ వస్తువుల ఎగ్జిబిషన్ కం సేల్ నిర్వహిస్తున్నట్లు చందమామ చిల్డ్రన్స్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దీపికా తెలియజేశారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఇందుకు సంబంధించిన గోడ పత్రికను సొసైటీ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో ఉన్న పేద, అనాధ పిల్లల చదువుల కోసం, వారి సంక్షేమం కోసం ప్రతి ఏడాది ఇటువంటి ఎగ్జిబిషన్లు నిర్వహిస్తు న్నామని చెప్పారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా వచ్చే లాభాలను బాలల సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. ఈనెల 7,8 తేదీలలో లయన్స్ క్లబ్ వేదికగా చందమామ చిల్డ్రన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎగ్జి బిషన్, అమ్మకాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు సహాయ పడాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్‌లో ఇంటిల్లాపాదికి అవసరమయ్యే గృహోపకరణాలు, స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతాల నుంచి వ్యాపా రులు వారి ఉత్పత్తులను విక్రయాలు చేస్తారని తెలిపారు.

సమావేశంలో సంస్థ ప్రతినిధులు దిలీప్, టీనా, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కళాకారుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

### కె.వి.పి.ఎస్. జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బన్న



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కె.వి.పి.ఎస్.నాయకులు

చోడవరం : ప్రభుత్వం డప్పు కళాకారుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వెంనే ప్రారంభించి, కళాకారులకు వెంటనే పించను మంజూరు చేయాలని కె.వి.పి.ఎస్. జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బన్న అన్నారు. స్థానిక విలేఖరులతో మంగళవారం మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా ఎస్.సి, కులంలోనే డప్పు కళాకారులు ఉన్నారని, వారంతా కడు పేదరికం అనుభవిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు డప్పు కళాకారులకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసినా చాలా మందికి అర్హత ఉన్నా, చాలా మందికి తెలియక పోవడంతో నమోదు చేసుకోక నష్టపోయూరన్నారు. ప్రభుత్వం ఆన్‌లైను నమోదు ప్రారంభించి డప్పు కళాకారుల పెన్షన్లు మంజూరు, అర్హులైన వారికి ఇళ్ళ స్థలాలు, గృహాలు, ఇన్సూరెన్సు సౌకర్యం తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.వి.పి.ఎస్, జిల్లా కమిటీ సభ్యులు ప్రేమ చంద్రశేఖర్, పెందుర్తి చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ సమాజం లెప్రసీ సేవలు ప్రశంసనీయం



డాబాగార్డెన్స్ : ప్రేమసమాజం మినీ సమావేశ మందిరంలో ప్రేమసమాజం కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లెప్రసీ సంస్థ 65వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించినాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా॥ బి.వి.రామచంద్ర హాజరై జ్యోతిని వెలిగించి వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ ఆశయాలతో ప్రేమసమాజాన్ని నిర్వహిస్తూ ప్రేమసమాజం ఆధ్వర్యంలో లెప్రసీ హోమ్‌ను నిర్వ హిస్తూ లెప్రసీ వ్యాధిగ్రస్తులను చేరదీసి వారికి సేవలు చేయడం ప్రశంసనీయమన్నారు. ప్రేమసమాజం కమిటీ చేపడు తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించి కమిటీ సభ్యులను అభినందించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రథమ హాస్పటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం.దివ్య మాట్లాడుతూ ప్రేమసమాజంలాంటి శరణాలయ సంస్థను విశాఖపట్నంలో స్థాపించి అనాధలను, వృద్ధులను ప్రేమతో సాకుతూ వారికి కావాల్సిన సదుపాయాలను సమకూరుస్తూ నిస్వార్థంగా సేవలందించడం మానవత్వానికి నిదర్శనమని తెలిపారు. సభాధ్యక్షులుగా వ్యవహరించిన ప్రేమసమాజం ఉపాధ్యక్షులు బుద్ధ శివాజి ప్రేమసమాజం కమిటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను తెలిపారు. సంస్థ గౌరవ కార్యదర్శి కోన జగదీశ్వరరావు, ప్రేమసమాజం పీఆర్వో ఎం.వి.రాజశేఖర్, ప్రేమ సమాజం కార్యవర్గసభ్యులు, బాల బాలికలు, సిబ్బంది, నగ రానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. లెప్రసీ హోమ్‌లో ఆశ్రయం పొందుతున్నవారందరికీ వస్త్రాలను అందజేశారు.

# కల్తీ ఎరువుల అమ్మకాలపై అప్రమత్తం : మంత్రి కురసాల

కాకినాడ : రాష్ట్రంలో కల్తీ ఎరువుల అమ్మకాలు అరికట్టడం పై వ్యవసాయ శాఖా మంత్రి కన్నబాబు సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం టెలిఫోన్ ద్వారా మంత్రితో మాట్లాడుతూ ఖమ్మం సరిహద్దు ప్రాంతంలో కల్తీ ఎరువులను స్వాధీనం చేయడం జరిగిందన్నారు. ఇటు వంటి సంఘటనల ద్వారా ఇరు రాష్ట్రాల రైతుల ప్రయోజనాలు దెబ్బతినే అవకాశం ఉందని, సత్వర చర్యలు తీసుకోవాలని తెలంగాణా మంత్రి కన్నబాబు దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సంఘటన పై మంత్రి స్పందిస్తూ కల్తీ ఎరువుల పంపిణీ జరుగుతున్న ప్రాంతాలను వెంటనే తనిఖీ చేసి వీటిని అరికట్టే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.

# పేదలకు అన్నదానం



నర్సీపట్నం : చింతకాయల వరహాలదొర చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటీలోని 1వ వార్డు కలాసి కాలనీ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద వరహాలదొర మనవడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మేనల్లుడు హర్ష అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాబా శ్రీను, లాలం మురళీకృష్ణ, గోవింద్, గవిరెడ్డి వెంకటరమణ, దనిమిరెడ్డి మధు, కొరుప్రోలు శ్రీను, దాడి శ్రీను, బోళెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



**విశాఖలోని మహారాణిపేటలో డిపిఆర్వో కార్యాలయం ఎదుటనున్న స్వచ్ఛంద సంస్థ ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా ఫెడరేషన్ వారికి కెనరా బ్యాంకు ఉద్యోగ సంఘాల వారు ఒక రిఫ్రిజిరేటరును బహుమతిగా అందించారు. సిరిపురంలోని కెనరా బ్యాంక్ ప్రాంతీయ అధికారి ఎ. రమేష్ బాబు చేతుల మీదుగా మంగళవారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు సిహెచ్. సత్య ఈ ఫ్రిజ్ స్వీకరించారు. సంస్థ సభ్యులు తమ ఉపాధికోసం తయారు చేస్తున్న ఆహార వస్తువుల ముడిపదార్థాలు నిల్వ చేసుకోవటానికి ఈ ఫ్రిజ్ ఎంతగానో ఉపయోగ పడుతుంది. తమ అవసరాన్ని గుర్తించి 30 వేలరూపాయల విలువైన ఫ్రిజ్ అందేలా చేసిన రోటరీ క్లబ్ విశాఖ సెంట్రల్ అధ్యక్షురాలు రేష్మ, కార్యదర్శి అభా, సభ్యులు ఉషారెడ్డి, ప్రీతి భాటియాలకు సత్య కృతజ్ఞతలు తెలిపారు.**

# ఆర్టికల్ 370 రద్దు చారిత్రక నిర్ణయం

భీమునిపట్నం : ఆర్టికల్ 370 రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి తెలియజేశారు. స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆర్టికల్ 370 రాయడానికి తిరస్కరించిన నేపద్యంలో శ్రీ హరి సింగ్ మహారాజ, జవహర్ లాల్ నెహ్రూలచే కాశ్మీర్ మొదటి ప్రధాన మంత్రిగా నియమించబడిన షేక్ అబ్దుల్లాచే రాయబడిందనీ ఆర్టికల్ 370 అని తెలిపారు. ఆ చారిత్రక చీకటి ఒప్పందాలకు ఆర్టికల్ 370 ని రద్దు ద్వారా ఉపశమనం లభించిందని, భరతమాతకు కిరీటం లాంటి కాశ్మీర్ శాశ్వతంగా భారత వశమవ్వబోతుందని, ఈ నిర్ణయం ద్వారా కాశ్మీర్ లో త్రివర్ణ పతాకం రెపరెపలాడబోతుందని అన్నారు.

పాక్ అక్రమాలకు, దౌర్జన్యా లకు అడ్డుకట్ట వేసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని యావత్ భారతదేశం హర్షిస్తుందని చెప్పారు . ఆర్టికల్ 370, 35ఎ, రద్దుతో జమ్మూ కాశ్మీర్ ముఖచిత్రం మార బోతుందని అక్కడి ప్రజలకు నిజమైన స్వతం త్రం ఇప్పుడే వచ్చినట్లని ఆయన అన్నారు.

# స్వచ్ఛత పై అవగాహన



భీమునిపట్నం: భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో ఈ నెల ఒకటవ తేది నుండి పదిహేనో తేది వరకు స్వచ్ఛ పక్వాడ 2019 కార్యక్రమం స్థానిక ఎస్.వి.ఎల్.ఎన్. కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఈ నెల ఒకటవ తేదిన స్వచ్ఛత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిదిగా కాంతి ప్రియ విచ్చేసి ఎన్. ఎస్.ఎస్. వాలంటీర్లుకు అవగా హనా కల్పించారు.

ఈ నెల రెండు నుండి ఐదు వరకు కళాశాల పరిసరాలు, తరగతిగదులు, ఆటస్థలం లను శుభ్ర పరచి మొక్కలు నాటారు.ఈనెల ఆరువ తేది నుండి ఎనిమిది వరకు ఎన్.ఎస్.ఎస్.దత్త గ్రామము అయిన గొల్లల తాళ్ళవలసలో బహిరంగ మల విసర్జన నిషేధం చెయాలని, పరిసరాల శుభ్రత యొక్క ప్రాము ఖ్యతపై ఎన్. ఎస్.ఎస్. వాలం టీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.నాగ లక్ష్మమ్మ పాల్గొని అవ గాహన కల్పించారు.

# గర్భిణీలకు పోషకాహార ప్యాకెట్లు పంపిణీ



సింధియా: పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 46 వార్డు ములగాడ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా కోరమండల్ సంస్థ ఆద్వర్యంలో మంగళవారం గర్భిణీ స్త్రీలకు పోషకాహార ప్యాకెట్లును పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధికారి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శారదాదేవి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో అవసరమని, పుట్టిన మరుక్షణమే తల్లిపాలు ఇవ్వడంవలన బిడ్డకు ఎటువంటి ఆనారోగ్యం రాదని, ఆరోగ్యంగా జీవిస్తాడని తెలిపారు. కోరమండల్ సంస్థ ఛీఫ్ మెడికెల్ ఆఫీసర్ డా. హెమంత్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంపట్ల శ్రద్ద వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ సంస్థ మేనేజర్ (హెచ్ఆర్) శ్రీకాంత్, అంగన్వాడీ సూపర్వైజర్ సుశీల, టీచర్స్ సలోమి, ఈశ్వరమ్మ, సూర్య, వరలక్ష్మి, ద్రాక్షయిని తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా నిలిపివేత

మాకవరపాలెం : రహదారి పనులు జరుగుతున్న నేపధ్యంలో లచ్చన్నపాలెం ప్రాజెక్టు నుంచి తాత్కాలికంగా తాగునీటి సరఫరా నిలిచివేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని బూరుగుపాలెం రహదారి పనులతో పెద్ద పైపులను తొలగించాల్సి వచ్చిందన్నారు. ఈ కారణంగా వారం రోజుల పాటు మండలంలోని బూరుగుపాలెం, పైడిపాల, పెద్దిపాలెం, తూటిపాల, తాడపాల తదితర గ్రామాలకు తాగునీటి సరఫరా ఉండదన్నారు. కావున ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

# అవంతీలో తరగతులు ప్రారంభం

భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాలలో నూతన విద్యా సంవత్సరం 2019-2020 లో ప్రవేశించిన ప్రదమ సంవత్సర ఇంజినీరింగ్ విద్యార్థులకు ఈ రోజు అనగా బుధవారం నుండి తరగతులు ప్రారంభం అవుతున్నాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ ఎస్ వి గణేష్ తెలియజేసారు. విశాఖపట్నం, విజయనగరం, లోని అన్ని ప్రాంతాలలో బస్సు సదుపాయం ఉన్నాదని, తల్లిదండ్రులు మరియు విధ్యార్థులు బస్సులు సమ యం మరియు యితర సమాచారం కోసం ఫోన్ నెం 99497 16016 డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్ ని సంప్రదించాలని తెలిపారు.

# 48వ వార్డులో అర్హులకు పింఛన్లు పంపిణీ



సింధియా: పారిశ్రామికప్రాంతంలోని జీవీయంసీ 48వ వార్డు ప్రియదర్శిని కాలనీలో లబ్ధిదారులకు పింఛన్లును వార్డు వైకాపా అధ్యక్షుడు జీవియస్ఎన్ రాజు మంగళవారం పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి వైకాపాతోనే సాధ్యమని అన్నారు. అర్హులైన వారు ఎవరైన ఫించన్లకోసం ధరకాస్తు చేసుకోవాలని వారికి సకాలంలో అందేటట్లు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యుసిడిఓ అధికారులు, వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బాలునిపై శునకాలు దాడి : తీవ్రమైన గాయాలు

భీమునిపట్నం: తగరపువలస బంగ్లామెట్ట వద్ద కొసన దుర్గాప్రసాద్ (5) తో పాటు ఆడుకుంటుండగా 8 శునకాలు కరవడంతో బాలుడికి తీవ్రమైన గాయాలయ్యాయి. స్థానికులు ఇచ్చిన వివరాలు ప్రకారం దుర్గా ప్రసాద్, తోటిపిల్లలతో ఆడుకుంటుండగా 8శునకాలు ఒకేసారి రావడంతో తోటి పిల్లలు హడలిపోయి పారిపోగా దుర్గా ప్రసాద్ వెళ్ళ లేకపోవడంతో శునకాలు కరిచాయి. కాగా ఈ బాలుడి ని చికిత్స భీమిలి ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

# బిడ్డకు తల్లిపాలే కీలకం




మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి

నర్సీపట్నం : బిడ్డకు తల్లిపాలే కీలకమని నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి అన్నారు. మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ పుట్టన వెంటనే బిడ్డకు ముర్రు పాలు పట్టాలన్నారు. తల్లిపాలపై ఎటువంటి అపోహాలు ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ జివి.రమణి, రవి, మెప్మా కార్యాలయ సిబ్బంది, పలువురు తల్లులు పాల్గొన్నారు.

## ఇసుక సరఫరా నిలిపివేయడంతో లక్షలాది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు

### బీజేపీ మజ్దూర్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ ఎంజిబి నాయుడు



విశాఖపట్నం : జగన్ సర్కారు రాగానే ఇసుక సరఫరాను నిలిపివేయటంతో లక్షలాది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని బీజేపీ మజ్దూర్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ ఎంజిబి నాయుడు విమర్శించారు.

విశాఖ బిజెపి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం జగన్ ఒక సంస్థ ఎండిలా ప్రవర్తిస్తు న్నారనీ, ప్రజల గోడు పట్టించుకోవటం లేదనీ అన్నారు. ఉద్యో గాలు ఇస్తున్నామని నోటిఫికేషన్లు ఇస్తూనే మరోవంక దశాబ్దాలుగా సేవ చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగింప చేస్తు న్నారని విమర్శించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటాన్ని తాము స్వాగతిస్తామని, కానీ అను బంధ విభాగాలు సహా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అందర్నీ రెగ్యులరైజ్ చేయా లన్నారు. 15 రోజుల సమయం ఇస్తున్నామని, ఇసుక సమస్యలు తీరకపోతే ఈ నెల 19 న ధర్నాలు చేస్తామనీ హెచ్చరించారు.

# ఆర్టికల్ 370 రద్దు హర్షణీయం



విశాఖపట్నం : జమ్ము కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్న ఆర్టికల్ 370 రద్దు చేయడం ఎంతో హర్షణీ యమని, భారత ప్రభుత్వం ఎంతో సాహసోపేత నిర్ణయంతో దేశ సమగ్రతకు శ్రీకారం చుట్టిందని మానవహక్కుల సెల్ జాతీయ అధ్యక్షులు కుప్పిలి రామకృష్ణ అన్నారు. మంగళవారం జరిగిన హెచ్.ఆర్.సి జాతీయ, రాష్ట్ర నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ 370 రద్దు వలన దేశానికి చేకూరే ప్రయోజనాలను, భారతదేశంలో నెలకొనే జాతీ యత, భారతీయత భావాల పెంపునకు సంభం దించిన అంశాలను విద్యార్థులు, యువకుల్లోకి తీసుకెళ్లాల్సిన భాద్యత మేధావులందరి పైన ఉందన్నారు. ఈ విషయమై అవగాహనా సదస్సులను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్.పి.శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి మీసాల రవీంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోన మంగయ్యనాయుడు, జిల్లా అధ్యక్షులు పి. శ్యామ్సుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడెం రామకృష్ణ, నగర అధ్యక్షులు బంటుపల్లి మహేష్, నగర ప్రధాన కార్యదర్శి కదిరి రాము, నగర కార్యనిర్వాహక కార్యదర్శి గొట్టివాడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# కుష్టు రహిత సమాజ నిర్మాణానికి ఎల్సిడిసి

### సంయుక్త కలెక్టర్ పి.రజనీకాంతారావు



శ్రీకాకుళం : కుష్టువ్యాధిరహిత సమాజ నిర్మాణానికి ఎల్.సి.డి.సి. కార్యక్రమం దోహద పడనున్నదని సంయుక్త కలెక్టర్ పి.రజనీ కాంతా రావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఛాంబరులో లెప్రసీ కేస్ డిటెక్షన్ కేంపెయిన్ (ఎల్.సి. డి.సి.) కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆగస్టు 16 నుండి 31వ తేదీ వరకు కేంపెయిన్ జరుగు తుందని, ఇప్పటి వరకు 2017,సం.లోను, 2018 సం.లోను 2 సార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది 3వ విడతగా ఈ కేంపెయిన్ నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. తద్వారా అక్టోబరు 2వ తేదీ మహాత్మాగాంధీ జయంతి నాటికి కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని అందించి ఆయనకు నిజమైన నివాళిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలోని 10 జిల్లాలలో ఈ కేంపెయిన్ ను నిర్వహించడం జరుగు తున్నదని తెలిపారు. ఆశా వర్కర్లు, పురుష వాలంటీర్లతో బృందాలను ఏర్పాటు చేసి, ఇంటింటికీ వెళ్ళి కుటుబంలోని ప్రతీ ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి, కుష్టు వ్యాధి లక్ష ణాలు వున్న వారిని గుర్తించడం జరుగుతుందని చెప్పారు. సదరు కేసును సంబంధిత ప్రాథ మిక ఆరోగ్య కేంద్ర వైద్యుల దృష్టికి తీసుకు వస్తారని, డి.పి.ఎం, ఎ.పి.ఎం, ఫిజియోథెరపిస్టుల ద్వారా పూర్తి వైద్య పరీక్షలు జరిపి వ్యాధి నిర్ధారణ జరిగిన తరువాత మందులను ఇచ్చి వారికి పూర్తి వైద్యాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎం.చెంచయ్య మాట్లాడుతూ, లెప్రసీ కేస్ డిటెక్షన్ కేంపెయిన్ కార్యక్రమాన్ని జిల్లాలో 3వ విడతగా నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య వుద్దేశ్యం దాగి వున్న కుష్టు వ్యాధిని గుర్తించి వారికి వ్యాధి డిఫర్మిటీ కాకుండా ట్రీట్ మెంట్ అందించడమేనని అన్నారు. జిల్లాలోని మొత్తం జనాభాకు ఈ పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. హాస్టళ్ళు, పాఠశాలలో సైతం కేంపెయిన్ నిర్వహించనున్నామని తెలిపారు జిల్లాలో ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి ఎల్.సి. డి.సి.కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. మెప్మా, ఐసిడిఎస్, ఆశా వర్కర్ల సహకారంలో పూర్తి స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వై.కామేశ్వర ప్రసాద్, డా. మెండ ప్రవీణ్, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు డైరక్టర్ కె.నాగమణి, మెప్మా పి.డి. ఎం.కిరణ్ కుమార్, డి.అండ్.హెచ్.ఓ. కార్యా లయపు డెమో పి.వెంకట రమణ, డి.పి.ఎం. వి.వి.అప్పల నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి డేవిడ్ రాజు, తదితరులు హాజరైనారు.

# ఒకరి అవయవదానం 8 మంది జీవితాలలో వెలుగు

## అవయవదాన దినోత్సవంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు



అవయవదానం అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.విజయబాబు

చోడవరం : ఆకస్మికంగా మరణించిన వ్యక్తి అవయవాలు దానం చేయడం ద్వారా మరో 8 మంది జీవితాలలో వెలుగులు నింపవచ్చని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు అన్నారు.ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హాలులో మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎవరైనా ఆకస్మికంగా మరణించిన వ్యక్తి శరీరంలోని గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, పెద్ద ప్రేగు, చిన్న ప్రేగు, ఎముకలు, కళ్ళు, తదితర వాటిని సకాలంలో సేకరించిన అవయవాలను దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మరణానికి చేరువగా ఉన్నవారికి అమర్చడం ద్వారా వారికి ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదించవచ్చన్నారు. అంతకు ముందు ఆల్ ఇండియా బాడీ, ఆర్గాన్ డోనర్సు అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ గూడూరు సీతామహాలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ జీవన్దాస్ ట్రాన్సుప్లాంట్ కో-ఆర్డినేటర్ సి.హెచ్.ఇందిర తదితరులు బ్రెయిన్ డెడ్ స్థితి, అవయవాల మార్పిడి పద్ధతి, అవయవదానం ఆవశ్యకతపై వివరించారు. ముఖ్యంగా దేశంలో ఏటా లక్షలాది మంది మూత్రపిండాలు(కిడ్నీ), కాలేయం పాడై అవయవాల మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారన్నారు.అవయవాలు సకాలంలో అందుబాటులోకి వస్తే వేలాధి మంది జీవితాలు ప్రాణదానం చేసి వారి జీవితాలలో వెలుగులు ప్రసాదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.వోలు, డాక్టర్ ఎస్.సత్య నారాయణ, ఆడారి అర్జున అప్పారావు, డాక్టరు బి.పద్మ, కళాశాల అధ్యాపకులు, స్థానిక సి.హెచ్.సి ఐ.సి.టి.సి కౌన్సిలర్ ఆర్.వెంకటరాజు, టైప్ ఇనిస్టిట్యూట్ విశ్వనాద్, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ ఉద్యోగాల పోటీ పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు గావించాలి

**పంచాయితీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలక ృష్ణ ద్వివేది వెల్లడి**



విశాఖపట్నంః గ్రామ సచివాలయ ఉద్యోగాల పోటీ పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివ ృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలక ృష్ణ ద్వివేది వీడియో కాన్ఫరెన్స్ లో పేర్కొన్నారు. సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లుతో ఆయన మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పరీక్షా కేంద్రాలు సాధ్యమైనంత వరకు జిల్లా కేంద్రాల్లోనే ఉండేలా చూడాలని, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, కళాశాలలను పరీక్షల నిర్వహణకు వినియోగించుకోవాలన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు వ్రాయనున్న అభ్యర్ధులకు కావలసిన ఫర్నీచర్, త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం ఉండేలా చూడాలని తెలిపారు. జిల్లా స్థాయిలో స్ట్రాంగ్ రూంను ఏర్పాటు చేసుకొని పరీక్షా పత్రాలను భద్రపరచుకోవాలని, అక్కడ నుండి పరీక్షా కేంద్రాలకు తరలించడానికి రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో సి.సి. కెమెరాలు, వీడియో కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టరు, జాయింట్ కలెక్టరు, జడ్.పి.సి.ఇ.ఓ., డి.పి.ఓ., డి.ఇ.ఓ.లతో మోనిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసుకొని పరీక్షల నిర్వహణను సమన్వయం చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లను గుర్తించాలని చెప్పారు. జిల్లా స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్.టి.సి.తో సమన్వయం చేసుకొని అభ్యర్థుల రవాణాకు ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు.

## రైవాడ కాలువ బ్రిడ్జికి మహర్దశ

**పరిశీలన చేసిన ఎమ్మెల్యే అధీప్‌రాజ్**



సబ్బవరం: రైవాడ కాలువ బ్రిడ్జికి మహర్ధశ వచ్చిందని చెప్పవచ్చును. ఎందుకంటే గతంలో ప్రభుత్వాలు ఏమి పట్టించుకోపోయినా ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పట్టించుకుందని చెప్పవచ్చు. గత టిడిపి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసినా ఎప్పుడూ పట్టించుకునే పాపాన పోలేదు. పిన్న వయస్సుడైన పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి గురించి పట్టించుకుని తన సొంత నిధులతో ఆసుపత్రి చుట్టూ పేరుకు పోయిన చెత్తను శుభ్రంగా క్లీన్ చేయించారు. అలాగే రైవాడ కాలువకు రక్షణ గోడలు కరువయ్యాయి. గతంలో ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణించే వారు తెలియక కాలువలో పడి మరణించే వారు. మామూలు రోడ్డు అనుకుని కాలువలో పడి మరణించేవారు. రాత్రులు అయితే మలుపు తెలియక తికమక పడి కొంత మంది రోడ్డు వెడల్పు చేయించి రక్షణ గోడలు కడితే గాని ఈ సమస్య నెరవేరదు. జోడుగుళ్ల నుండి వైజాగ్, గాజువాక వెళ్లే వారు, అధికంగా ఈ మార్గంలో ద్విచక్ర వాహనాలు, లారీలు తిరుగుతాయి. అసలే ఈ రోడ్డు సింగిల్ రోడ్డు ఇక్కడి ప్రజలు, మాజీ సర్పంచ్ మండల సముద్రం, వైసిపి నేత బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము ఇతర నాయకులు ఎమ్మెల్యే అధీప్‌రాజ్‌కు ఈ బ్రిడ్జి గురించి విన్నవించారు. వెంటనే అధీప్‌రాజ స్పందించి ఈ కాలువ బ్రిడ్జిని మంగళవారం పరిశీలించి సంబంధిత అధికార్లతో మాట్లాడారు. ఈ బ్రిడ్జికి నిధులు ఎంత అవుతాయో తెలిపితే నిధులు కేటాయిస్తామని జోడుగుళ్ల వాసులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తుంపాల అప్పారావు, వడ్డాది అప్పలరాజు, కనకరాజు, బైలపూడి దేముడుబాబు, పరవాడ రమణ, వైసిపి నాయకులు , కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**వాలంటీర్లు శిక్షణా కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్**

**డిప్యూటీ కమీషనర్ పి.ఎస్.ఆర్ ప్రసాద్**



సబ్బవరం: గ్రామ వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నిర్ధేశించిన పనులను పారదర్శకంగా చేయాలని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ , డిప్యూటీ కమీషనర్ పి.ఎస్.ఆర్ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న సమావేశ మందిరంలో మంగళవారం గ్రామ వాలంటీర్ల శిక్షణ తరగతి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎస్.ఆర్ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజలకు సంక్షేమ పధకాలు అందే విధంగా కృషి చేయాలి. గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిస్కరించాలని అన్నారు.

ఈ శిక్షణా తరగతులు 10వ తేదీ వరకు జరుగుతాయని 15వ తేదీన విధుల్లో చేరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిపాలనాధికారి షేక్ బాబూరావు, ఈఓఆర్‌డి ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మొదటి బ్యాచ్ వాలంటీర్లకు శిక్షణ



గొలుగొండ: మండలంలో మొదటి బ్యాచ్ 13 పంచాయతీలకు చెందిన గ్రామ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం మంగళవారం సాయంత్రంతో ముగిసింది. వాలంటీర్లు అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఎంపిడిఒ డేవిడ్‌రాజు అన్నారు. 6, 7 తేదీల్లో మిగిలిన 11 పంచాయతీలకు చెందిన 160 మంది వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

## రూ. 1000 కోట్ల బాండ్ జారీపై ప్రజానీకానికి 10.5% వడ్డీ ఆఫర్ చేసిన ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్

విశాఖపట్నం: భారతదేశపు అతిపెద్ద నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలలో ఒకటైన ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్, బాండ్ల పబ్లిక్ ఇష్యూను ఆగస్టు 06, 2019 న ప్రారంభించనుంది. ఈ బాండ్లు 10.5% వడ్డీ రేటు, అధిక స్థాయి భద్రతను అందిస్తాయి. సంవత్సరానికి 6% కన్నా తక్కువ వడ్డీని అందించే బ్యాంక్ ఫిక్స్ డ్ డిపాజిట్లతో పోలిస్తే, ఐఐఎఫ్ఎల్ బాండ్లు

రిటైల్ పెట్టుబడిదారులకు కనీసం 4 శాతం పాయింట్లు ఎక్కువగా అందిస్తాయి. ఆర్‌బిఐ వడ్డీ రేట్లను మరింత తగ్గించే అవకాశం ఉన్న సమయంలో, స్టాక్ మార్కెట్లు ప్రతి కూల రాబడిని ఇస్తున్న సమయంలో ఐఐఎఫ్ఎల్ బాండ్లు రిటైల్ పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన ప్రతిఫలాలను ఇస్తాయి. ఐఐఎఫ్ఎల్ బాండ్లు 10.50% అత్యధిక వార్షిక వడ్డీ రేటును 69 నెలల కాలవ్యవధికి అందిస్తాయి. సెక్యూర్డ్ విభాగంలో 15 నెలల స్వల్ప కాలపరిమితి కోసం 10.00% వార్షిక వడ్డీరేటును ఈ బాండ్లు అందిస్తాయి. జీరో కూపన్ బాండ్లతో పాటు ఈ బాండ్లు నెల వారీ, త్రైమాసిక, వార్షిక చెల్లింపు సదుపాయాన్ని కలిగి ఉంటాయి. సెక్యూర్డ్ కేటగిరీలో 39 నెలల కాలవ్యవధి బాండ్లు ఉన్నాయి. మ్యాట్ మాత్రమే చెల్లించే కార్పొరేట్‌లు, ట్రస్ట్ లు కూడా ఈ బాండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు, మరీ ముఖ్యంగా 15 నెలల కాల వ్య వధి వద్ద వడ్డీ రేటు చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. స్వల్పకాలిక లిక్విడిటీ కారణంగా, 15 నెలల బాండ్లు చక్కటి ధరను కలిగి ఉంటాయి. పన్ను సర్దుబాటు ప్రాతిపదికన ఇటువంటి సంస్థలకు 10% వడ్డీ రేటు చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ తరహా ఇతర ఇన్ స్ట్రుమెంట్స్ ఏవీ కూడా ఇలాంటి రాబడిని ఇవ్వవు. క్రిసిల్ ఈ ఇన్ స్ట్రుమెంట్ కు ఎఎ / స్టేబుల్ గా రేటింగ్ ఇచ్చింది. సకాలంలో ఆర్థిక బాధ్యతలను నెరవేర్చడం మరియు చాలా త క్కువ క్రెడిట్ రిస్క్ ను కలిగి ఉండటానికి సంబంధించి అధిక స్థాయిలో భద్రతను కలిగి ఉన్నట్లుగా ఈ ఇన్ స్ట్రుమెంట్స్ పరిగణించ బడ్డాయి. ఐఐఎఫ్ఎల్ బాండ్లు రూ.1,000 ముఖవిలువతో జారీ అవుతాయి. అన్ని విభాగాల్లో కూడా కనీస దరఖాస్తు పరిమాణం రూ. 10,000. పబ్లిక్ ఇష్యూ ఆగస్టు 06, 2019 న ప్రారంభమవుతుంది. ముందస్తు మూసివేత ఎంపికతో ఆగస్టు 30, 2019 న ముగుస్తుంది. మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికన కేటాయింపు చేయబడుతుంది. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రమేలా ఈ సందర్భంగా మాట్లాడుతూ, నబశీ;భారతదేశం అంతటా 1,947 శాఖలతో పటిష్ఠ భౌతిక ఉనికి కలిగి ఉండి, బాగా వైవిధ్యభరితమైన పోర్ట్ ఫోలియోతో, ఇప్పటి వరకూ అంతగా సేవలు పొందలేకపోయిన వివిధ వర్గాల వారి రుణ అవసరాలను తీర్చగలుగుతున్నాము. సేకరించిన నిధులు ఇలాంటి విభాగాలలో మా కార్యకలాపాలను విస్తరించడంలో మాకు సహాయపడతాయి అని అన్నారు.

## ఒరిగిన ఆర్టీసి బస్సు



గొలుగొండ: మండలంలోని జోగుంపేట జంక్షన్‌లో ఆర్టీసి బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. మంగళవారం సాయంత్రం కేడిపేట నుండి నర్సీపట్నం వెళ్తున్న ఆర్టీసి బస్సు జోగుంపేట సాయిబాబా ఆలయం వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి మార్జిన్ దిగడం జరిగింది. భారీ వర్షంతో పాటు రెండు రోజుల క్రితం కేబుల్ వైర్ల కోసం తవ్విన గోతుల్లోకి బస్ వెళ్లింది. దీంతో వెంటనే బస్సు గోతుల్లోనికి దిగి చాలా వరకు ఒరిగిపోయింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి బస్సును కంట్రోల్ చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఎవరికి ఎటువంటి గాయాలు తగలలేదు. ప్రయాణికులు డ్రైవర్ సీటు నుండి సురక్షితంగా బయటకు రావడం జరిగింది.

## జమ్ముకశ్మీర్‌లో కొత్తశకం ఆరంభమైంది : గల్లా



దిల్లీ: ఆర్టికల్ 370 రద్దుతో జమ్ముకశ్మీర్‌లో కొత్త శకం ఆరంభమైందని లోక్‌సభలో తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత గల్లా జయదేవ్ అన్నారు. జమ్ముకశ్మీర్ పునర్విభజన బిల్లుకు తెదేపా మద్దతు తెలుపుతోందని స్పష్టంచేశారు. 370 అధికరణ రద్దును ప్రతిపాదిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెట్టిన బిల్లుపై మంగళవారం లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఈ బిల్లు జమ్ముకశ్మీర్ ప్రగతికి మార్గం సుగమం చేస్తుందని అభిప్రాయపడ్డారు. తమ పార్టీ అధినేత చంద్రబాబు ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని చెప్పారు. జమ్ముకశ్మీర్ అభివృద్ధికి ఇప్పటిదాకా రూ.వేల కోట్లు ఖర్చు చేశారని.. అయినా అక్కడ ఉగ్రవాదం పెరిగిందే తప్ప ఎలాంటి అభివృద్ధీ జరగలేదన్నారు. ఈ బిల్లుతో కశ్మీర్‌లోని గిరిజన మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. జమ్ముకశ్మీర్‌లోని సమస్యలకు పరిష్కారం ఉందని అక్కడి ప్రజలకు కేంద్రం భరోసా ఇవ్వాలన్నారు. అభివృద్ధికి ఓ రోడ్‌మ్యాప్ రూపొందించి దానిమేరకు ముందుకెళ్లాలని సూచించారు. తద్వారా కశ్మీర్‌లో శాంతి, సామరస్యాన్ని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని జయదేవ్ కోరారు.

## టీమిండియా కొత్త కోచ్‌గా రవిశాస్త్రి?

ముంబయి: టీమిండియా కోచ్‌గా రవిశాస్త్రి ఎంపిక దాదాపు ఖాయమే అనిపిస్తోంది. కోహ్లీసేన కోచ్‌గా విదేశీయులను నియమించే కన్నా భారతీయుడే మేలని క్రికెట్ సలహా కమిటీ (సీఏసీ) భావిస్తోందని సమాచారం. కపిల్ దేవ్, అన్షుమన్ గైక్వాడ్, శాంతా రంగస్వామితో కూడిన కమిటీలో ఒకరు ఈ విషయం స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. 'విదేశీ కోచ్‌ను ఎంపిక చేయాలన్న ఆసక్తి మాకు లేదు. నిజమే, గ్యారీ కిర్‌స్టన్ స్థాయి వ్యక్తులు దరఖాస్తు చేశారు. అయినప్పటికీ భారతీయుడికే తొలి ప్రాధాన్యత. అలాంటప్పుడు మార్పు కోసం ఎందుకు చూడాలి? ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త ఒప్పందం కుదుర్చుకొనేందుకు శాస్త్రియే ఫేవరెట్. ముగ్గురు సభ్యుల కమిటీ వేర్వేరు అభిప్రాయాలతో నిర్ణయం తీసుకోవడం జరగకపోవచ్చు. ముగ్గురూ వేర్వేరు వ్యక్తులను ఎంపిక చేస్తే ఛైర్మన్ ఓటు కీలకం అవుతుంది. ఇప్పటికైతే మేం అలా లేం. కమిటీ బోర్డుకు ఐచ్ఛికాలు ఇస్తుంది.

## కరాటే రాష్ట్ర రిఫరీగా సత్యశ్రీదేవి



రావులపాలెం: రుద్రమ్మదేవి షాటోకాన్ కరాటే అసోసియేషన్, ఇండియా నిర్వహించిన జడ్జ్ అండ్ రిఫరీ ట్రైనింగ్‌లో రావులపాలెంకు చెందిన కరాటే టీచర్ ఈతకోట సత్యశ్రీదేవి ఉత్తమ ప్రతిభ కనబరిచి రిఫరీ సర్టిఫికెట్ పొందినట్లు రాష్ట్ర రుద్రమదేవి కరాటే అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు టి. అబ్బులు తెలిపారు. ఈ నెల 4న హైదరాబాద్‌లో జరిగిన సెమినార్‌లో ఈ ఘనత సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భముగా శ్రీదేవిని కొత్తపేట శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి, విక్టరీ గ్రూప్స్ అధినేత డా॥ గొలుగూరి వెంకటరెడ్డి, సిఆర్‌సి కార్యదర్శి కర్రి అశోక్‌రెడ్డి, చల్లా ప్రభాకరరావు తదితరులు అభినందించారు.

## మార్పు సంస్థ చేయూత వినియోగించుకోవాలి

**సంస్థ వ్యవస్థాపకులు రాజేంద్రన్**



రావులపాలెం: అల్ప సంఖ్యాక ఎస్సీ, ఎస్‌టి, చిన్న చిన్న వ్యాపారులకు, స్వయం ఉపాధి వార్లకు ఆర్ధిక వనరులను అందించి ముందుకు తీసుకు వెళ్ళడమే మార్పు స్వచ్ఛంద సంస్థ లక్ష్యమని మాకా రాజేంద్రన్ తెలిపారు. మంగళవారం మండల పరిధి గోపాలపురం గ్రామంలో ఎరుకుల కమ్యూనిటీకి చెందిన 20 కుటుంబాలకు ఋణ మంజూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా అమ్మ మాక్స్ సంస్థ వ్యవస్థాపకులు మాకా రాజేంద్రన్ మాట్లాడుతూ గత 20 సం॥లుగా మార్పు సంస్థ గ్రామీణ దళితుల మధ్య అనేక రకాల చైతన్య, అభివృద్ది కార్యక్రమాలు నిర్వహిస్తోందని, సమాజంలో జరుగుతున్న మార్పుల్లో భాగంగా గ్రామీణ దళితుల జీవన విధానంలో పలు మార్పులు సంభవించాయని, వృత్తి వ్యాపకాల్లో ముందడుగు వేస్తున్నారని, వ్యవసాయ కూలీలుగా ఉన్న దళితులు కౌలు రైతులుగా, స్వయం ఉద్యోగులుగా రూపాంతరం చెందుతున్నారని, అటువంటి వారి ఆర్ధిక అవసరాలు తీర్చేందుకు ఆర్ధిక సంస్థలు లేనందున పెట్టుబడులకు ప్రైవేటు వ్యక్తులపై ఆధారపడకుండా సకాలంలో ఆర్ధిక వనరులు పొందలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అట్టి ఆర్ధిక వనరులను గ్రామీణ దళిత కౌలుదార్లకు, చిన్న చిన్న వ్యాపారులకు, స్వయం ఉపాది, అల్ప సంఖ్యాక ఎస్సీ, ఎస్‌టిలకు సంస్థ అందించనుందని అదే కోవలో ఈ రోజు ఎరుకుల కమ్యూనిటీకి చెందిన 20 మందికి ఋణాలు అందించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఆయా వర్గాల అభివృద్ధికి సంస్థ అందిస్తున్న ఋణాలు వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ మాక్స్ రావులపాలెం, కొత్తపేట సిఈఓలు పితాని మంగాదేవి, కాకర వీరమణి, గ్రామ ఎరుకుల కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరు నెలలు వరకూ తల్లిపాలు ఇవ్వాలి

**వారోత్సవాలులో ఎమ్మెల్యే ఉమాశంకర గణేష్**



నర్సీపట్నం(నాతవరం): ఆరు నెలలు వయస్సు వరకు ఖచ్చితంగా తల్లి పాలు ఇవ్వడం ద్వారా బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. కోటవురట్ల సిడిపిఒ శాంతిప్రియ ఆధ్వర్యంలో ఘనంగా తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక కాలంలో పాశ్చాత్య సంస్క అతికి ప్రాధాన్యత ఇవ్వడం మంచిది కాదని ఆయన హితవు పలికారు. అనంతరం ఆయనను గజమాలతో సత్కరించారు. సామాజిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదగరీశ్వరరావు, పార్టీ నాయకుడు జమీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ మంగళ వ్రతం



రావులపాలెం: శ్రావణ మాసం అతి పవిత్ర మాసమని, నెలల క్రమంలో 5 వ మాసాన్ని శ్రావణ మాసమని అంటారని, ఈనెలలో జరిపే పూజలు, వ్రతాలకు విశిష్టమైన ఫలితం దక్కుతుందని టిటిడి వేద పండితులు పెదసనగంటి సీతారామమూర్తి శర్మ అవధాని తెలిపారు. పవిత్ర శ్రావణ మాసంలో మంగళవారానికి ఒక విశిష్టత ఉందని, మంగళవారం రోజు తెల్లవారుఝామున వర్షం సైతం లెక్కచేయకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో స్త్రీలు విశేష సంఖ్యలో పవిత్ర గోదావరి స్నాన మాచరించి, శ్రావణ లక్ష్మికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అవధాని అమ్మ వార్కి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అశేషంగా భక్తులు పాల్గొని అమ్మవార్కి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసం అత్యంత పవిత్ర మాసమని, ఆడవారు అత్యంత సంతోషంగా ఉండే మాసమని, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు జన్మించిన శ్రవణా నక్షత్రం పేరుతో వచ్చే మాసమంటే మహా విష్ణువుకు ఎంతో ప్రీతి అని, వరలక్ష్మి, గౌరి, సుబ్రహ్మణ్యేశ్వరునికి అత్యంత ప్రీతిగల మాసము శ్రావణమాసమని తెలిపారు. ఈ నెలలో లక్ష్మీదేవిని పూజించిన దీర్ఘాయుష్షు, సుమంగళి యోగం, అష్టైశ్వర్యాలు లభిస్తాయని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# లక్ష్యం వైపు చంద్రయాన్-2..



దిల్లీ : భారత్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-2.. లక్ష్యం వైపు దూసుకెళ్తోంది. ఇందులో భాగంగా విజయవంతంగా ఐదోసారి దీని కక్ష్యను పెంచారు. భూస్థిర కక్ష్యలో తిరుగుతున్న చంద్రయాన్-2 కక్ష్యను మంగళవారం మధ్యాహ్నం ఐదో సారి పెంచినట్లు ఇస్రో వెల్లడించింది.

మంగళవారం మధ్యాహ్నం 3.04 నిమిషాల సమయానికి ఇంజిన్లను 17 నిమిషాల పాటు మండించి 276 X 142975 కి.మీ పరిధి కక్ష్యలో చంద్రయాన్-2ను విజయవంతంగా ప్రవేశపెట్టామని శాస్త్రవేత్తలు తెలిపారు.

ప్రస్తుతం అన్ని సవ్యంగా జరుగుతున్నాయి అని ఇస్రో అధికారులు తెలిపారు. నాలుగో దశ కక్ష్య పెంపు నాలుగు రోజుల క్రితమే విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే.

ఆగస్టు 14న చంద్రుడు పరిభ్రమిస్తున్న కక్ష్యలోకి చంద్రయాన్-2 ప్రవేశిస్తుంది. అనంతరం చంద్రుడి స్థిర కక్ష్యలోకి ఆగస్టు 20 నాటికి చేరుతుంది. అనంతరం సెప్టెంబరు 7న చంద్రుడి ఉపరితలంపై ల్యాండర్ విక్రమ్ దిగుతుంది. విక్రమ్ నుంచి ప్రజ్ఞాన్ అనే రోవర్ బయటకొచ్చి పరిశోధనలు జరుపుతుంది. గత నెల 22న జీఎస్ఎల్వీ మార్క్-3 ద్వారా చంద్రయాన్-2 ప్రయోగాన్ని చేపట్టిన విషయం తెలిసిందే.

# చీకటిరోజు కాదు.. వెలుగులు నింపేరోజు

## తెరాసపక్ష నేత నామా నాగేశ్వరరావు

దిల్లీ: జమ్మూకశ్మీర్ రాష్ట్ర విభజన బిల్లుకు ప్రతిఒక్కరూ మద్దతు తెలపాలని లోక్‌సభలో తెరాసపక్ష నేత నామా నాగేశ్వరరావు అన్నారు. జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370 అధికరణను రద్దు చేస్తూ లోక్‌సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టిన బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఆర్టికల్ 370 రద్దు సంతోషదాయకమన్నారు. ఈ బిల్లును వ్యతిరేకించే వారిని దేశ ప్రజలు వదిలిపెట్టరన్నారు.

గతంలో జరిగిన తప్పేదో జరిగిపోయిందని.. దాన్ని సరిదిద్దేందుకు అంతా సంఘీభావం తెలుపుదామన్నారు. ఆర్టికల్ 370 రద్దు స్వాగతించదగిన విషయమని చెప్పారు. ఆర్టికల్ 370 రద్దును పలు పార్టీలు చీకటి రోజుగా అభివర్ణించడంపై ఆయన వ్యాఖ్యలు చేశారు. ఈ నిబంధన రద్దు చేయడం చీకటి రోజు కాదు.. అభివృద్ధి వెలుగులు నింపే రోజు అన్నారు.

వచ్చే ఐదేళ్లలో జమ్మూకశ్మీర్‌కు సంపూర్ణ అధికారం ఇస్తామని అమిత్ షా చెప్పారని ఈ సందర్భంగా నామా గుర్తు చేశారు. అమిత్ షా చేసిన ప్రకటన జమ్మూకశ్మీర్ వాసులకు ఆనందం కలిగిస్తుందన్నారు.

జమ్మూకశ్మీర్ పునర్విభజన బిల్లుకు తమ పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలుపుతోందని నామా నాగేశ్వరరావు స్పష్టంచేశారు. విభజన తర్వాత కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో పయనిస్తోందని చెప్పారు. విభజన తర్వాత విద్యుత్, సాగునీరు సమృద్ధిగా అందిస్తున్నామన్నారు.

తెలంగాణ చిన్న రాష్ట్రమైనా రైతులు ఆనందంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. యువత ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ఈ బిల్లుకు మద్దతిస్తున్నట్టు చెప్పారు. కశ్మీర్ అభివృద్ధి, వికాసం కోసం మద్దతిస్తున్నట్టు స్పష్టంచేశారు.



# ఒకే దేశం, ఒకే జెండా.. నినాదం మంచిదే

న్యూఢిల్లీ: ఒకే దేశం, ఒకే జెండా నినాదం మంచిదేనని, ఇది తమకు కూడా సమ్మతమేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజు స్పష్టం చేశారు. ఆర్టికల్ 370 రద్దు తీర్మానం, జమ్మూకశ్మీర్ పునర్విభజన బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. జమ్మూకశ్మీర్ విషయంలో దశాబ్దాల కల నెరవేరుతుండటం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల జమ్మూకశ్మీర్‌లో మంచి జరుగుతుందని ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

# కష్టించి పనిచేసేవారికి పదవులు వాటంతటవే వరిస్తాయి

- పార్టీ విజయానికి కృషి చేసిన మోపిదేవి వెంకట రమణ
- ఘనంగా మోపిదేవి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, : రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక, మార్కెటింగ్ శాఖ మంత్రి మోపిదేవి వెంకటరమణ జన్మదిన వేడుకలను నగరంలో మద్దిల పాలెంలోగల పార్టీ కార్యాలయము నందు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ కష్టించి పనిచేసే వారికీ పదవులు వెతుక్కొని వస్తాయని, అందుకు మంత్రి మోపిదేవి వెంకటరమణే ఉదా హరణ అన్నారు. నిత్యం పార్టీ విజయానికి కృషి చేస్తూ కష్టకాలంలో సైతం పార్టీ వెంటే నడిని మంచి మనిషి మోపిదేవి అన్నారు. వైసీపీ కార్యాలయంలో నగర పార్టీ అధ్యక్షులు సి.హెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కోలా గురువులు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, మాజీ శాసన సభ్యులు మళ్ళ విజయ ప్రసాద్, పార్లమెంట్ కార్యనిర్వహక ఆధ్యక్షులు బెహరా భాస్కరరావు, సమన్వయ కర్త కేకే రాజు, అక్కరమని విజయనిర్మల, రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి ఎన్ కృష్ణంరాజు, పేర్ల విజయ్ చంద్ర, మొల్లి అప్పారావు, కార్యవర్గ సభ్యులు అంగ రామ ప్రసాద్ , కోస్తా ఆంధ్ర మైనారిటీ అధ్యక్షులు ఐ.హెచ్ ఫరూక్, సతీష్ వర్మ, జిల్లా, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు పిల్లా వెంకట లక్ష్మి, కలిధండి బద్రినాద్, కే రామన్న పాత్రుడు ,సత్యల సాగరిక , బోని శివ రామ కృష్ణ , బాక్కి శ్యామ కుమార్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ జే అప్పలరాజు, దాడి సత్యనారాయణ , గళ్ళ శ్రీనివాస్, రాష్ట్ర అనుబంధ విభాగాల సభ్యులు అల్లంపల్లి రాజ బాబు, శ్రీదేవి వర్మ , శ్రీదేవి మత్యం సుధా , టి శరత్చంద్ర , మధులత నాయుడు , సుందర్ రావు, ముక్బాల్, పార్టీ ముఖ్య నాయుకులు పొట్టి మూర్తి, వార్డు అధ్యక్షులు గణేష్, గిరి బాబు, రామమోహన, పితల వాసు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజాసేవలో ముందుండే వ్యక్తి..

### గాజువాకలో మోపిదేవి జన్మదిన వేడుకలు

జిల్లా ఇంచార్జ్, రాష్ట్రమంత్రివర్యులు మోపిదేవి వెంకటరమణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీవీయంసీ 50వ వార్డు ప్రియదర్శిని కాలనీ రామాలయం వద్ద పల్లవసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమ్మిడి ఆనందరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా అభిమానులు నడుమ భారీ కేక్‌ను కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ సంధర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ మంత్రి మోపిదేవి వెంకటరమణ కష్టబడే వ్యక్తిత్వం కలవాడని, ప్రజాసేవలో ముందుండే మంచివ్యక్తి అని కొనియాడారు. ఆయన సేవలను ఇటుపార్టీ, అటు ప్రజలు మరువలేరని అన్నారు. నిండూ

నూరేళ్ళు అష్టఐశ్వర్యాలతో జీవించాలని ఆ భగవంతుడు ఆయనకు శక్తిని ప్రసాదించాలని కోరారు. అనంతరం పేదలకు దుప్పట్లును పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు తిప్పల వంశీరెడ్డి, దొడ్డిరమణ, పల్లసేన రాష్ట్ర అద్యక్షులు విశ్వనాధపల్లి నాగసుందర్, ఓలేటి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానిది సాహసోపేత నిర్ణయం

## 370 రద్దు హర్షణీయం .. బిజెపి నగర అధ్యక్షుడు నాగేంద్ర

విశాఖ సిటీః భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో మంగళవారం సాయంత్రం నగర పదాధికారుల సమావేశం జరిగింది. నగర అధ్యక్షుడు వీ నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ, జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర పునర్విభజన బిల్లును ఉభయ చట్ట సభలు ఆమోదించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి నగర పార్టీ తరుపున ధన్యవాదాలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పి.వి. చలపతిరావు ఆర్టికల్ 370 చరిత్రను అందరికి వివరించారు. ఆర్టికల్ 370 రద్దు కోరుతూ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ 1952లో చేపట్టిన కాశ్మీర్ యాత్ర, దానిలో పాల్గొనడానికి ఆయన విజయవాడ వరకు వెళ్లి పార్టీ ఆదేశాల మేరకు ఆగిపోవడం, డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదానం, 1992లో తీవ్రవాదుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ అప్పటి భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు మురళి మనోహర్ జోషీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు శ్రీనగర్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ కోసం బయలుదేరడం, అప్పటి కేంద్ర ప్రభుత్వం బీజేపీ కార్యకర్తలను జమ్మూలోని నిలువరించి కొద్దిమంది నాయకులను మాత్రమే శ్రీనగర్ లోని జాతీయ పతాక ఆవిష్కరణకు అనుమతించడం, మురళి మనోహర్ జోషీ, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు తాను కూడా జాతీయ పతాకావిష్కరణలో పాల్గొనడం లాంటి ఉద్విఘ్న ఘటనలను గుర్తు చేసుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు ఆర్టికల్ 370 ,35ఏ వలన జరిగిన పర్యవసానాలను కాశ్మీర్‌కు జరిగిన నష్టాలను వివరించారు. సమావేశం తదనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయానికి



హర్షిస్తూ బీజేపీ కార్యకర్తలు జాతీయ జెండాలను చేపట్టి, టపాసులు పేలుస్తూ, మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కాశీవిశ్వనాథ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేంద్ర ప్రకాష్, జిసి నాయుడు, నగర ప్రధాన కార్యదర్సులు వీ రవీంద్ర రెడ్డి , ఎ కేశవకాంత్ , ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 370లోని మూడో సెక్షన్ కేంద్రానికి వరం

దిల్లీ: 370వ అధికరణం జమ్మూ-కశ్మీర్‌లో అమలు కాకుండా చేసే నిబంధన కోసం మోదీ సర్కారు.. రాజ్యాంగంలో ఎక్కడెక్కడో వెతకాల్సిన అవసరం కలగలేదు. అదే అధికరణంలో మూడో సెక్షన్ కింద ఉన్న ఒక నిబంధన ప్రభుత్వానికి ఉపయోగపడింది.

### ఎందుకు రద్దు చేయలేదు?

370అధికరణాన్ని రద్దు చేయడం అంత సులువు కాదు. 368 అధికరణం కింద రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. ఈ అంశంపై సుప్రీం కోర్టులో దాఖలైన దావాలు కూడా ఇందుకు ప్రతిబంధకమయ్యాయి. ఈ నేపథ్యంలో 370లోని మూడో సెక్షన్ మోదీ సర్కారుకు వరంగా మారింది. రాజ్యాంగ సవరణ అవసరాన్ని అది తప్పించింది.

అందువల్లే ఆ అధికరణాన్ని రద్దు చేయడం లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్దిష్టంగా రాజ్యసభలో చెప్పారు.


### 3వ సెక్షన్‌లో ఏముంది?

370లోని 3వ సెక్షన్ సారాంశం ప్రకారం.. ఈ అధికరణంలో ఉద్ఘాటిస్తున్న అంశాల మాటెలా ఉన్నా ఒక బహిరంగ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రపతి ఈ అధికరణాన్ని క్రియారహితం చేయవచ్చు. లేదా కొన్ని మినహాయింపులు, సవరణలతోనే దాన్ని అమలు చేయవచ్చు. 370 అధికరణం చెల్లుబాటులో లేకుండా చేయడానికి పార్లమెంటు ఆమోదం పొందాల్సిన అవసరాన్ని కూడా 3వ సెక్షన్ తప్పించింది. అందువల్ల రాష్ట్రపతి నోటిఫికేషన్ ద్వారా ఆ పనిని కేంద్రం పూర్తి చేసింది.

దీనిపై గతంలో జారీ అయిన రాష్ట్రపతి ఉత్తర్వులను అధిగమించింది. ఇలాంటి ఆదేశాల జారీకి రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం అవసరం. ప్రస్తుతం జమ్మూ-కశ్మీర్‌లో అసెంబ్లీ రద్దయింది. రాష్ట్రపతి పాలన ఉంది.

# కశ్మీర్‌లో హెల్మెట్ తయారీ

న్యూఢిల్లీ: కశ్మీర్‌లో కీలకమైన ఆర్టికల్ 370ను రద్దు చేసిన 24 గంటల్లో ఒక కంపెనీ అక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ప్రకటించింది. హెల్మెట్ల తయారీ సంస్థ స్టీల్‌బర్డ్ స్పందిస్తూ కశ్మీర్‌లో పారిశ్రామిక విప్లవానికి, ఉద్యోగ కల్పనకు ఇదొక గొప్ప ప్రారంభం అని పేర్కొంది. నరేంద్ర మోదీ నుంచి ఇందుకు ఆశిస్తున్నాం. దీంతో కశ్మీర్ లోయ మిగిలిన భారతావనితో కలువనుంది.




# కశ్మీర్‌పై భారత్‌కు మద్దతివ్వండి



వాషింగ్టన్: ఆర్టికల్ 370 రద్దు, జమ్ము కశ్మీర్ రాష్ట్ర పునర్విభజనకు మద్దతు పలకాల్సిందిగా భారతీయ అమెరికన్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కోరారు. ఇదే సమయంలో సీమాంతర ఉగ్రవాదానికి మద్దతునిస్తున్న పాకిస్థాన్‌ను కట్టడి చేయాలని ట్రంప్‌ను అభ్యర్థించారు. దీనివల్ల కశ్మీర్ సమస్యకు కొంతైనా పరిష్కారం లభించే అవకాశముందని తాము ట్రంప్‌కు వివరించినట్లు హిందూ అమెరికన్ ఫౌండేషన్ (హెచ్ఏఎఫ్) ఎండీ సమీర్ కాల్రా వెల్లడించారు. తాత్కాలిక నిబంధనలైన ఆర్టికల్ 370, 35ఏ ను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం కశ్మీర్ సమస్య పరిష్కారంలో కీలకమైందని ఆయన అన్నారు. తద్వారా యావత్ భారతంలో అమలవుతున్న చట్టాలన్నీ కశ్మీర్‌కూ వర్తిస్తాయని అన్నారు. మోదీ తీసుకున్న నిర్ణయం.. 73వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారతీయులకు ఇచ్చే బహుమతి అని ఓవర్‌సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భాజపా (ఓఎఫ్‌బీజేపీ) అధ్యక్షుడు కృష్ణా రెడ్డి అన్నారు. ఆనాడు నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదాన్ని ఇప్పుడు మోదీ సరిదిద్దారని అభిప్రాయపడ్డారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాబోయే రెండు రోజుల్లో ఓఎఫ్‌బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర విభజన చర్యల వల్ల కశ్మీర్‌లో శాంతి నెలకొనే అవకాశముందని పలు భారతీయ అమెరికన్ సంఘాలు అభిప్రాయపడ్డాయి. అంతేకాక లండన్‌కు చెందిన ఇండో-యురోపియన్ కశ్మీర్ ఫోరం (ఐఈకేఎఫ్), ఒట్టావాకు చెందిన ఇండో-కెనడియన్ కశ్మీర్ ఫోరం తదితర సంఘాలు కూడా మోదీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాయి.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com